# మనసులో మాట

KANCHARLA

నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం..

సంచలన తెలుగు దిన పత్రిక

## ఉత్తరాంధ్ర

| | | |
|---|---|---|
| విశాఖపట్నం | విజయనగరం | అనకాపల్లి |
| శ్రీకాకుళం | అల్లూరి జిల్లా (పాడేరు) | పార్వతీపురం |

మంగళవారం 2 జూన్ 2026 పేజీలు 16





### కోనేరులో చెత్త కుప్పలు...



- పట్టించుకోని అధికారులు
- భవిష్యత్తులో నీటి కరవు ముప్పు!

2

# మోదకొండమ్మ జాతరకు భారీ ఏర్పాట్లు

**ఆలయ కమిటీ చైర్మన్ పుష్పాల అప్పలరాజు**





2






మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా ఆదర్శం.. సంచలన తెలుగు దిన పత్రిక

# మెగా డీఎస్సీపై వైసీపీ నిరసన




అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టరేట్ వద్ద డీఎస్సీ అక్రమాలపై నిరసన తెలుపుతున్న వైసీపీ నాయకులు, నిరుద్యోగులు

- **డీఎస్సీ అక్రమాలపై విచారణ జరిపించాలని డిమాండ్**

**పాడేరు రూరల్ జూన్ 1మనసులో మాట**

మెగా డీఎస్సీ నిర్వహణలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో సోమవారం అల్లూరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు, అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం పాల్గొన్నారు.

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు డీఎస్సీ నిర్వహణలో చోటుచేసుకున్న అక్రమాలకు నిరసనగా నిరుద్యోగులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కలెక్టరేట్ ఎదుట బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ డీఎస్సీ నిర్వహణలో జరిగిన అక్రమాలు, వైఫల్యాలకు కూటమి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేసి, సిట్టింగ్ జడ్జి లేదా సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. కలెక్టర్ స్పందిస్తూ డీఎస్సీ ప్రక్రియ సక్రమంగానే జరిగిందని పేర్కొన్నట్లు నాయకులు తెలిపారు.

# మాడుగుల శ్రీ మోదకొండమ్మ వారి జాతర కు భారీ ఏర్పాట్లు

- **ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు**

**వి మాడుగుల జూన్ 1 (మనసులో మాట)**



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం మాడుగుల గ్రామదేవత శ్రీ మాదకొండమ్మ వారి జాతర మహోత్సవాన్ని జూన్ నెల రెండున మంగళవారం నాడు ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ, ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు తెలిపింది . జాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నాడు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని పట్టు వస్త్రములతోనూ బంగారు వెండి ఆభరణములతోనూ పూలమాలలతోనూ అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అమ్మవారి ఆలయం వద్ద ఉత్సవం రోజున తప్పట గుళ్ళు చిటికెల భజనలు బండ్ల వేశములు కవాలి డాన్సులు, పులి వ్యాసములు వంటి వాటితో బాణసంచా వెలుగులతో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఇదే రోజు రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా డాన్స్ బేబీ డాన్స్ హంగామా సూపర్ డూపర్ డూప్స్ డాన్స్ 2026 చింతామణి గయోపాఖ్యానం సత్య హరిచంద్ర డాన్స్ ఉత్సవ్ చర్మ చిత్రకళా ప్రదర్శన వంటి కార్యక్రమాలను భక్తులకు కనువిందుగా ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ కమిటీ తెలిపింది ఈ కార్యక్రమాలలో భక్తులందరూ పాల్గొనాలని ఆలయ కమిటీ కోరింది.

# కిడ్నీ వ్యాధుల సమస్య పరిష్కారానికి కమిటి

## : మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు





**సంతబొమ్మాళి, జూన్ 1 (మనసులో మాట) :**

గ్రామ ప్రజలకు పట్టిపీడిస్తున్న కిడ్నీ వ్యాధి సోకడానికి గల కారణాలను పరిశోధించడానికి సర్వే బృందాన్ని ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సంతబొమ్మాళి మండలం తోటాడ గ్రామంలో ప్రజా సేవలో భాగంగా గడప గడపకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను మంత్రి చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కిడ్నీ సమస్య ఉన్నందున నీటి ద్వారా లేక ఇతర కారణాల వలన కిడ్నీ వ్యాధి సోకుతుందన్న విషయాలు పరిశోధన చేసేందుకు సర్వే బృందాన్ని పంపించి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు స్పష్టం చేశారు. గ్రామాల్లో మంచినీటి సమస్య పరిష్కారానికి టెక్కలి నియోజకవర్గం లోనీ గ్రామాలకు ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు అందించే బృహత్కర కార్యక్రమానికి ఇటీవలే రాష్ట్ర ముఖ్యమంత్రి రూ.620 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. తొలి విడత లో వంద కోట్లు కేటాయించినట్లు వివరించారు. గత ప్రభుత్వంలో గ్రామాలు ఎటువంటి అభివృద్ధి జరగలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కోటబొమ్మాళి నుండి తోటాడ గ్రామం వరకు తారు రోడ్డు నిర్మాణం చేపట్టామని, తోటాడ, బలరాంపురం గ్రామాల అభివృద్ధి పనులకు సుమారు రూ.72 లక్షల వరకు జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. గడిచిన 24 మాసాల్లో ఎవరు ఊహించని విధంగా అభివృద్ధి పనులు చిత్తశుద్ధితో చేశామన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమాంతరంగా ప్రణాళికతో ముందుకు సాగుతోందని మంత్రి పేర్కొన్నారు. గత 24 నెలల్లో 65 లక్షల మంది లబ్ధిదారులకు రూ.65 వేల కోట్ల మేర పింఛన్లు అందించామని వెల్లడించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలులో ప్రభుత్వం చిత్తశుద్ధితో విజయవంతంగా అమలు చేస్తుందన్నారు. 2029 నాటికి రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి సమగ్ర మౌలిక సదుపాయాలు అందించి అభివృద్ధిలో ఆదర్శంగా నిలపడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల అయిన రైల్వే జోన్ ఏర్పాటుకు అవసరమైన 54 ఎకరాల భూమిని కేటాయించకుండా కాలయాపన చేసిందని, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుచేసి కార్యకలాపాలు మొదలు అయ్యే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేశారన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ ప్రకటించి నిరుద్యోగులకు ఉపాధ్యాయ ఉద్యోగ నియామకాలు చేపట్టినట్లు గుర్తు చేశారు. మహిళలు ఇప్పటివరకు డబ్బులు చెల్లించి గ్యాస్ సిలిండర్ తీసుకున్న తర్వాత ఖాతాలో సొమ్ము జమ అయ్యేదని, ఇకపై మహిళలకు గ్యాస్ సిలిండర్ ఇబ్బంది లేకుండా ఏడాదిలో ఎప్పుడైనా మూడు గ్యాస్ సిలిండర్లు తీసుకునే విధంగా కూపన్లను త్వరలో పంపిణీ చేయునట్లు తెలిపారు.

అనంతరం గ్రామంలోని రూ. 37 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను, మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణాన్నీ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు కింజరాపు హరిప్రసాద్, ఆర్డీఓ ఎమ్. కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# కోనేరులో చెత్త కుప్పలు...



- **పట్టించుకోని అధికారులు**
- **భవిష్యత్తులో నీటి కరవు ముప్పు!**

**నెల్లిమర్ల, జూన్ 1, ( మనసులో మాట)**

భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలో పర్యావరణానికి, భూగర్భ జలాల సంరక్షణకు అత్యంత కీలకమైన స్థానిక కోనేరు ప్రస్తుతం తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోంది. గ్రామంలోని చెత్తనంతా తెచ్చి ఈ కోనేరులోనే వేస్తుండటంతో, ఇది క్రమంగా తన ఉనికిని కోల్పోతోంది. ఇప్పటికే కోనేరులో చాలా భాగం చెత్తతో నిండిపోవడంతో వర్షపు నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోతుందని, ఫలితంగా రాబోయే రోజుల్లో తీవ్ర తాగునీటి సమస్యలు తలెత్తుతాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా, చెత్త పేరుకుపోవడాన్ని ఆసరాగా చేసుకుని కోనేరు ఆక్రమణలకు గురయ్యే ప్రమాదం కూడా పొంచి ఉందని హెచ్చరిస్తున్నారు.

ప్రభుత్వం లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మించిన "చెత్త నుండి సంపద కేంద్రం" ప్రస్తుతం వినియోగంలో లేకపోవడం పట్ల తీవ్ర విచారం వ్యక్తమవుతోంది. దాన్ని పక్కనబెట్టి, చెత్తను ఇలా నీటి వనరుల్లో పడేయడం వల్ల ప్రజల ఆరోగ్యం, పర్యావరణం దెబ్బతింటున్నాయి.

గ్రామ ప్రజల భవిష్యత్తు మరియు నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని, పంచాయతీ, రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి కోనేరును పరిరక్షించాలని మన గ్రామం - మన బాధ్యత సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా ఆదర్శం.. సంచలన తెలుగు దిన పత్రిక

# ఎస్టీ నాయక్‌లకు కుల ధ్రువీకరణ పత్రాల జారీకి ప్ర-త్యేక చర్యలు

- **జూన్‌లో విద్యార్థులు, నిరుద్యోగులకు ప్రాధాన్యం – జేసీ తిరుమాని శ్రీపూజ**

**పాడేరు రూరల్, జూన్ 1 మనసులో మాట**



జిల్లాలోని అర్హులైన ఎస్టీ నాయక్ సామాజిక వర్గానికి నిబంధనల ప్రకారం కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ తెలిపారు.

జిల్లాలో అధికారిక సర్వే గణాంకాల ప్రకారం సుమారు 8,883 ఎస్టీ నాయక్ కుటుంబాలు నివసిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ సామాజిక వర్గానికి చెందిన వారు అవసరమైన ఆధారాలు, వివరాలతో తమ పరిధిలోని గ్రామ సచివాలయాల ద్వారా సంబంధిత మండల తహసీల్దార్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సచివాలయం, తహసీల్దార్ స్థాయి పరిశీలన అనంతరం సబ్ కలెక్టర్ ఆమోదంతో కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయబడతాయని తెలిపారు.

ప్రజల సౌకర్యార్థం ఈ ప్రక్రియను రెండు విడతల్లో చేపడుతున్నట్లు వెల్లడించారు.

**మొదటి విడత – జూన్ నెల:**

విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులు, కొత్తగా ఉద్యోగాల కోసం నమోదు చేసుకునే నిరుద్యోగులకు ప్రాధాన్యత ఇచ్చి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయనున్నట్లు తెలిపారు.

**రెండవ విడత – జూలై నెల:**

మొదటి విడత పూర్తైన అనంతరం మిగిలిన కుటుంబ సభ్యులందరికీ జూలై నెలలో కుల ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు.

అర్హులైన ఎస్టీ నాయక్ కుటుంబాలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని గ్రామ సచివాలయాల ద్వారా వెంటనే దరఖాస్తులు నమోదు చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ విజ్ఞప్తి చేశారు.

# మహిళల రక్షణే పోలీసుల ప్రధాన కర్తవ్యం"

**చీపురుపల్లి, జూన్ 1 :(మనసులో మాట)**



చీపురుపల్లి పరిధి లో వంగపల్లిపేట లో ఉపాధి హామీ పథకం పని ప్రదేశం వద్ద సందర్శించి చీపురుపల్లి పోలీసులు,మహిళలపై నేరాల నివారణ, మాదక ద్రవ్యాల దుర్వినియోగం నివారణ, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, రోడ్డు భద్రత అంశాలపై వేతనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శంకర్ రావు మాట్లాడుతూ మహిళ పట్ల జరుగుతున్న నేరాలు , ఈవ్ టీజింగ్, గృహ హింస, చిన్నపిల్లల పట్ల జరుగుతున్న నేరాలు గూర్చి అవగాహన కల్పిస్తూ, వాటి కొరకై తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేస్తూ, మహిళల రక్షణే చీపురుపల్లి పోలీసుల ప్రధాన కర్తవ్యమని, మహిళలపై జరిగే వేధింపులు, నేరాల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మహిళలు, యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండి వ్యక్తిగత వివరాలను ఎవరికీ తెలియజేయవద్దని అవగాహన కల్పించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అరకులోయప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపల్ గా కుసుమకుమారి పదవి బాధ్యతలు

**అరకులోయ, జూన్ 1 (మనసులో మాట):**



అరకులోయ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా ఆర్ కుసుమకుమారి సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. విశాఖపట్నంలో గల వీఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో సేవలందిస్తూ పదోన్నతి పై ఇక్కడికి బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా కళాశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది నూతన ప్రిన్సిపల్ ను పుష్ప గుచ్చాలతో ఘనంగా స్వాగతించారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భముగా ఆమెకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ కళాశాల అభివృద్ధి విద్యార్థుల శ్రేయస్సు మరియు విద్యా ప్రమాణాల పెంపు కోసం తమ సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపల్ 6 కుసుమకుమారి నాయకత్వంలో కళాశాల మరింత అభివృద్ధి సాధించి ఉన్నత విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వ ఆదేశాల అనుగుణంగా కృషి చేస్తామన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ కు కళాశాల కుటుంబ సభ్యులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యుత్ శాఖ పనితీరుపై హోం మంత్రి అసంతృప్తి




- **సమీక్ష సమావేశంలో అధికారులకు అనిత హెచ్చరిక**

**నక్కపల్లి, జూన్ 1 (మనసులో మాట) :**

విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది పనితీరుపై రాష్ట్ర హోం శాఖ, విపత్తు నిర్వహణ మంత్రి వంగలపూడి అనిత అసంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ తో కలిసి విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇటీవల నియోజకవర్గంలో సంభవించిన ఈదురుగాలుల బీభత్సానికి విద్యుత్తును పునరుద్ధరించడంలో సిబ్బంది అధికారులు పూర్తిగా విఫలమయ్యారని మంత్రి అనిత ఆక్షేపించారు. రెండు నెలలుగా విద్యుత్ శాఖ పనితీరు ఆశించిన స్థాయిలో లేదని అసహనం ఆమె వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా నాణ్యమైన విద్యుత్తును అందించడంపై దృష్టి సారించాలన్నారు. మండలాలకు సంబంధించిన పూర్తి సమాచారం అధికారుల వద్ద ఉండాలని లేనిపక్షంలో సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడం సాధ్యం కాదని అధికారులకు తెల్చి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూర్య ఘర్ పథకాన్ని ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించి అవగాహన కల్పించడంలో ఆశించిన స్థాయిలో సిబ్బంది పనితీరు లేదన్న అభిప్రాయాన్ని ఆమె వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ సిబ్బంది పనితీరుపై పలు ఫిర్యాదులు అందుతున్నాయని, భవిష్యత్తులో ప్రజలకు ఇబ్బంది లేకుండా అధికారులు సిబ్బంది పనితీరు మెరుగుపరుచుకోవాలని హోం శాఖా మంత్రి వంగలపూడి అనిత సున్నితంగా హెచ్చరించారు. సమీక్ష సమావేశంలో విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ ప్రసాద్, నాలుగు మండలాలకు సంబంధించిన విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పశువుల పాక దగ్ధం

**బుచ్చియ్యపేట, జూన్ 1 (మనసులో మాట) :**



మండలంలోని వడ్డాదిలో సోమవారం తెల్లవారు ఝామున జరిగిన అగ్ని ప్రమాదంలో పశువుల పాక దగ్ధమయ్యింది. ఈ ప్రమాదంలో వడ్డాది గ్రామానికి చెందిన రైతు భావిశెట్టి రాముకు చెందిని పశువుల పాక దగ్ధమయ్యి సుమారు రెండున్నర లక్షల విలువచేసే రెండు గేదలు మరియు పశువులు పాక పూర్తిగా అగ్నికి ఆహుతయ్యింది. ఈ విషయం తెలుసుకున్న వడ్డాది పి ఎ సి ఎస్ ఛైర్మన్, టిడిపి టౌన్ అధ్యక్షులు దొండా నరేష్ బాధితులను పరామర్శించారు. ఈ విషయంపై శాసనసభ్యులు కె ఎస్ ఎన్ ఎస్ రాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ బత్తుల తాతయ్య బాబు దృష్టికి తీసుకెళ్లి బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి ఆర్థిక సహాయం వచ్చేలాగా చూస్తానని హామీ ఇచ్చారు. గుర్తు తెలియని వ్యక్తులు అగ్గిపెట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్టు భావిస్తున్నారు.

## దారభోగాపురంలో హెరిటేజ్ డెయిరీ పాల సేకరణ కేంద్రం ప్రారంభం



**( రాంబిల్లి జూన్ 1 మనసులో మాట )**

రాంబిల్లి మండలం దారభోగాపురం గ్రామంలో హెరిటేజ్ డెయిరీ నూతన పాల సేకరణ కేంద్రాన్ని హెరిటేజ్ డెయిరీ హెచ్‌పీసీ మేనేజర్ కూండ్రపు శేషు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పాడి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, హెరిటేజ్ డెయిరీకి పాలు సరఫరా చేసే రైతులకు పలు సంక్షేమ పథకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ సేవలను రూ.50కే అందిస్తున్నామని, ఆడ దూడ జననాన్ని ప్రోత్సహించే ప్రత్యేక కృత్రిమ గర్భధారణ సేవను రూ.500కే అందజేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే రైతులకు సంవత్సరానికి రెండుసార్లు బోనస్ పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జి.గోవిందు, ఎం.రాజు, ధూళి రమణ, ఎస్. సూరిబాబు, కె. నూకరాజు,కె.రమణ,ఎస్.రమణతోపాటు పలువురు పాడి రైతులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతకు సంపూర్ణ రక్షణ 'శక్తి యాప్'

- **గొడ్డుపాలెం మహిళా అవగాహన సదస్సులో ఎస్ ఐ సన్యాసినాయుడు**



**నెల్లిమర్ల, జూన్ 1, (మనసులో మాట)**

సమాజంలో మహిళల రక్షణతోనే సంపూర్ణ శ్రేయస్సు కు నాంది అంటూ దూసుకుపోతున్న డెంకాడ ఎస్ ఐ సన్యాసినాయుడు . మహిళలకు ఏ ఆపద వచ్చినా పోలీసులు ఉన్నారనే భరోసాను వారిలో కల్పించడమే ఎస్ ఐ ఎ. సన్యాసినాయుడు లక్ష్యం.సోమవారం ఉదయం గొడ్డుపాలెం గ్రామస్తులతో చెరువు వద్ద ఉపాధి హామీ పనులు చేస్తున్న పెద్ద మొత్తంలో ఉన్న మహిళలతో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి, వారితో మహిళల భద్రత మరియు వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు సన్యాసినాయుడు. ప్రభుత్వం మహిళలు క్షేమంగా నిర్భయంగా మెలగాలని సదుద్దేశంతో అనేక సేవలను అందుబాటులోకి తెచ్చిందని తెలియజేశారు. ముఖ్యంగా 'శక్తి యాప్' యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ, మహిళలు బయటకు వెళ్ళినప్పుడు లేదా ఏదైనా అభద్రతకు గురైన సమయాలలో శక్తి యాప్ లోని ఎస్ ఓ ఎస్ బటన్ ను నొక్కడం ద్వారా క్షణాల్లో పోలీసుల సహాయ,సహకారాలు పొందవచ్చని మహిళలకు సూచించారు.

## జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాల్లో సవర వెంకటరావు విద్యార్థికి 473 వ ర్యాంక్


**పాలకొండ , జూన్ 1, మనసులోమాట:**



సోమవారం వెలువడిన ఆల్ ఇండియా జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాల్లో పార్వతీపురం మన్యం జిల్లాలోని సీతంపేట మండలం కుసిమి సమీపంలోని వజ్జగూడ గిరిజన గ్రామ ప్రాంత విద్యార్థి సవర వెంకటరావు ఎస్ టి కేటగిరీ ద్వారా జాతీయ స్థాయిలో 473 వ ర్యాంక్ ను సాధించారు. సీతంపేట సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గిరిజన గురుకుల కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు జేఈఈ శిక్షణ కొరకు ప్రత్యేకంగా శ్రీకాకుళం లో ఏర్పాటు చేసిన ఐఐటి సూపర్ 60 లో శిక్షణ పొంది జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. మరో ఐదుగురు విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి ఎస్టీ కేటగిరీలో ప్రిపరేటరీ ర్యాంకులు సాధించారు.

## సముద్ర ఆహార సరకు నిర్వహణలో దేశంలోని విశాఖ అగ్రస్థానం

- **భారత సముద్ర ఆహార ఎగుమతులు 8.45 బిలియన్ డాలర్లు**
- **2025-26 సంవత్సరంలో ఫ్రోజెన్ రొయ్యలు ఎగుమతులలో టాప్**
- **యుఎస్ఎ, చైనా అగ్ర దిగుమతిదారులు**




**విశాఖసిటీ..జూన్1(మనసులో మాట)**

202526 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం 19,72,018 మెట్రిక్ టన్నుల సముద్ర ఆహారాన్ని 73,890.46 కోట్ల రూపాయల (8.46 బిలియన్ డాలర్లు) విలువతో ఎగుమతి చేసి, పరిమాణం, విలువ పరంగా కొత్త రికార్డు సృష్టించిందని మెరైన్ ప్రొడక్ట్స్ ఎక్స్పోర్ట్ డెవలప్మెంట్ అథారిటీ (ఎంపెడా) చైర్మన్ పి. జవహర్ తెలిపారు. ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితులు కొనసాగుతున్నప్పటికీ భారత సముద్ర ఆహార ఎగుమతులు ఈ స్థాయికి చేరుకోవడం విశేషమని ఆయన పేర్కొన్నారు.ఫ్రోజెన్ రొయ్యలు ఎగుమతులలో ప్రధాన ఉత్పత్తిగా నిలిచి, మొత్తం సముద్ర ఆహార ఎగుమతుల్లో 49,037.93 కోట్ల రూపాయల 15,624.48 మిలియన్ డాలర్లు) ఆదాయాన్ని సాధించాయి. ఇది మొత్తం ఎగుమతి పరిమాణంలో 40.19 శాతం మొత్తం డాలర్ ఆదాయంలో 66.52 శాతం వాటాను కలిగి ఉంది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే రొయ్యల ఎగుమతులు రూపాయి విలువలో 13.16 శాతం. డాలర్ విలువలో 864 శాతం పెరిగాయి.202526లో మొత్తం 7,92,647 మెట్రిక్ టన్నుల ఫ్రోజెన్ రొయ్యలు ఎగుమతి చేయబడ్డాయి. ఇందులో యునైటెడ్ స్టేట్స్ 2,56,128 మెట్రిక్ టన్నులతో అతిపెద్ద మార్కెట్గా నిలిచింది. అనంతరం చైనా 1,69,505 మెట్రిక్ టన్నులు, యూరోపియన్ యూనియన్ 1,35,599 మెట్రిక్ టన్నులు, ఆగ్నేయాసియా 83,810 మెట్రిక్ టన్నులు, జపాన్ 40,776 మెట్రిక్ టన్నులు, మధ్యప్రాచ్యం 30,478 మెట్రిక్ టన్నులు దిగుమతి చేసుకున్నాయి.

## వైఎస్సార్ రైతు విభాగం సంయుక్త కార్యదర్శిగా తాడేల మన్మధరావు


**కురుపాం, జూన్ 1 (మనసులో మాట)**



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా జియ్యమ్మవలస మండలం పరజపాడు పంచాయతీ లక్ష్మీపురం గ్రామానికి చెందిన తాడేల మన్మధ రావు నాయుడు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర పార్టీ కార్యాలయం నుండి వచ్చిన నియామక పత్రం ను, మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి, జిల్లా పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు ద్వారా సోమవారం అందుకున్నారు. ఈ సందర్భంగా మన్మధ నాయుడు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి, మాజీ డిప్యూటీ సి.ఎం పుష్పశ్రీ వాణి కి, పార్టీ అధ్యక్షులు పరీక్షిత్ రాజు కు, కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో తాను చినమేరంగి పి.ఎ.సి.ఎస్ అధ్యక్షునిగా జిఎం వలస మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గా పనిచేసిన అనుభవంతో తనకు నేడు లభించిన ఈ పదవికి న్యాయం చేస్తానని అన్నారు.

## రైతు భరోసా కేంద్రంలో సిమెంట్ బస్తాలు..
### రైతులకు భరోసా ఎక్కడ?

**గొలుగొండ, జూన్ 1,( మనసులో మాట):**






రైతులకు విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ సలహాలు అందించేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు ఇప్పుడు తమ అసలు లక్ష్యాన్ని కోల్పోతున్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గొలుగొండ మండలం నాగాపురం గ్రామంలో ఉన్న రైతు భరోసా కేంద్రం ఇందుకు నిదర్శనంగా మారిందని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ అవసరాలకు ఉపయోగపడాల్సిన ఈ కేంద్రంలో తాజాగా సిమెంట్ బస్తాలను నిల్వ చేయడం చర్చనీయాంశమైంది. ఎరువులు, విత్తనాలు ఉండాల్సిన చోట భవన నిర్మాణ సామగ్రి కనిపించడంతో రైతులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

# భక్తుల పాలిట కల్పతరువు శ్రీ మోదకొండమ్మ వారు






**వి మాడుగుల జూన్ 1 (మనసులో మాట)**

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం భక్తుల పాలిట కొంగు బంగారం భక్తుల పాలిట కల్పతరువు మాడుగుల శ్రీ మోదకొండమ్మ తల్లి. అనకాపల్లి జిల్లాలో మాడుగుల గ్రామానికి కిలోమీటర్ దూరంలో పాండవుల చెరువుకు ఆనుకొని శ్రీ మోదకొండమ్మ వారి దేవాలయం వెలసి ఉంది. అమ్మవారి దేవాలయానికి తూర్పున నీటితో నిండిన పెద్ద చెరువు, ఎత్తైన పర్వతాలు చుట్టూ పచ్చని పంట పొలాలతో ఆహ్లాదకరంగా ఉంటుంది. కోరిన కోర్కెలు తీర్చే శ్రీ మోదకొండమ్మ వారిని దర్శించుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తుంటారు. అమ్మవారికి ప్రతి మంగళవారం, ఆదివారం ప్రత్యేక పూజలు అభిషేకములు నిర్వహిస్తూ ఉంటారు. ఈ రోజుల్లో ఆలయ ప్రాంతం భక్తులతో నిండి జాతరను తలపిస్తుంది. అమ్మవారి అనుగ్రహానికి పాత్రులైన కొందరు భక్తులు నగదు రూపంలోనూ, బంగారు రూపంలోనూ కానుకలను సమర్పిస్తూ ఉంటారు. దేశంలో ప్రముఖులే కాకుండా విదేశీయులు కూడా తరచూ అమ్మవారిని దర్శించుకోవడం విశేషం. 18వ శతాబ్దంలో లింగభూపతి మహా రాజకుమారుడు కృష్ణ భూపతి మహారాజు పాలనలో ఈ గ్రామానికి పాడేరు ఏజెంట్స్ తో అనుబంధం ఉంది ఏజెన్సీలో మినుములూరు వద్ద వెలిసిన శ్రీ మోదకొండమ్మ సంసనాదీసులకు ఆరాధ్య దేవతగా వెలిసింది అందుకే ప్రతి యాట జరిగే అమ్మవారి నెలరోజుల పండగ ముందు కొలువులో అమ్మవారి ఘటాలను కోటలోకి వెళ్లిన తర్వాత గ్రామంలో తిరిగే సాంప్రదాయం ఉంది, సంస్థనాధీసులు ఏలుబడి అనంతరం ప్రజలే అమ్మవారి ఉత్సవాలు జాతరలు జరుపుతారు,అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం, ఇబ్బంది కలగకుండా ఆలయం వద్ద విశ్రాంతి భవనాలు, కళ్యాణ మండపాలను కూడా ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల

# మహిళల రక్షణే ప్రధాన కర్తవ్యం:నారాయణరావు

**గుర్ల జూన్ 1 (మనుసు లో మాట )**




చీపురుపల్లి నియోజకవర్గం పరిధిలో గల గుర్ల మండల ఎస్ఐ పి నారాయణరావు గ్రామ సందర్శనలో భాగంగా దామర సింగి గ్రామాన్ని సందర్శించి మహిళలపై నేరాల నివారణ, మాదక ద్రవ్యాల దుర్వినియోగం నివారణ, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, రోడ్డు భద్రత అంశాలపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మహిళల రక్షణే గుర్ల పోలీసుల ప్రధాన కర్తవ్యమని, మహిళలపై జరిగే వేధింపులు, నేరాల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు* . యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండి వ్యక్తిగత వివరాలను ఎవరికీ తెలియజేయవద్దని అవగాహన కల్పించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు సూచించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.ఎస్ఐ, మరియు సిబ్బంది పాల్గొన్నారు

# ఉపాధి వేతనదార్లుకు ఉచితంగా ఫలహారం, మజ్జిగ పంపిణీ

**ఎస్. రాయవరం, జూన్ 1,(మనసులో మాట):**



ఎస్.రాయవరం మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన ముఠా మేస్త్రి మంతిన నాగేష్ మరోసారి తన మానవత్వం చాటుకున్నారు. ఉపాధి హామీ పథకం కింద తిమ్మాపురంలో పనిచేస్తున్న ఉపాధి శ్రామికులకు సోమవారం ఉదయం వేడివేడి అల్పాహారాన్ని, మజ్జిగను అందించారు. ఉదయాన్నే పరికరాలతో పనికి వచ్చిన శ్రామికులకు ఆకలి తీర్చేందుకు గానుఫలహారాన్ని, చల్లని మజ్జిగను స్వయంగా వడ్డించారు. మేస్త్రి మంతిన నాగేష్ కు ఉపాధికూలీలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్రి సత్యనారాయణ ,ఎంపీటీసీ బొండా దివాణం ,శానాపతి బాబురావు (మాష్టారు),అమలకంటి గోవిందు,అప్పికొండ బుజ్జి,గుర్రం నానాజీ,మందగుదుల రమణ,సమ్మెంగి వెంకన్న, గుర్రం ధన, బొండా శ్రీను,లంక మూలయ్య,వంగలపూడి రాము,ఈగలపాటి గోవింద,వంగలపూడి రమణ,గుర్రం లోవరాజు,ఉగ్గిన శ్రీనివాస్ ,మంతిన శివ,వంగలపూడి గోవింద,జోగాడ చిట్టిబాబు,సమ్మెంగి రామకృష్ణ,గోళ్ళ సురేష్,సుందరపు నానాజీ,మంతిన గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లిలో మూగజీవాలకు తాగునీరు ఏర్పాటు



- **కొణతాల అప్పలరాజు మిత్రమండలి....**
- **కొణతాల అప్పలరాజును పలువురు అభినందన...**

**అనకాపల్లి రూరల్, జూన్ 1 (మనసులో మాట):**

అనకాపల్లి పట్టణంలో మూగజీవాలు కోసం తాగునీటి తొట్టెలు ఏర్పాటు చేశారు. ఆదివారం హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బిజెపి నాయకుడు కొణతాల అప్పలరాజు మిత్ర మండలి ఆధ్వర్యంలో ఆదివారం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కొణతాల అప్పలరాజు మాట్లాడుతూ కొణతాల అప్పలరాజు మిత్ర మండలి ఆధ్వర్యంలో ఓ చిన్న ఆదుకునే ప్రయత్నం చేయడం జరిగింది. ఎండ ఉష్ణోగ్రత 39 డిగ్రీల నుంచి 40 డిగ్రీల వరకు ఉండడంవల్ల సాధారణ ప్రజలు ఎండ తాపాన్ని తట్టుకోలేక ఇంటికే పరిమితమై ఆరోగ్య జాగ్రత్తలు తీసుకుంటున్నాం. బయట రోడ్డుపై విహరిస్తున్న మూగజీవాలకు, పక్షులకు నీరు అందక విలవిలలాడుతున్న సమయంలో అప్పలరాజు మిత్ర మండలి సభ్యుల సహకారంతో పట్టణంలో ఉన్న 15 పైచిలుకు ప్రధాన కూడలిలో ప్రత్యేకమైన గోలాలు ఏర్పాటుచేసి వాటికి నీటిని అందించే ఏర్పాట్లు చేశామన్నారు. ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న మూగజీవాలు కోసం మానవత్వం ఉన్న ప్రతి మనిషి ఇటువంటి కార్యక్రమాలు చేయాలని ఆయన మనస్ఫూర్తిగా కోరారు.

# రూ. 4.13 కోట్లతో బీటి రోడ్డుకు శంకుస్థాపన



- **మంత్రి గుమ్మడి సంధ్యారాణి**


**పార్వతీపురంమనసులో మాట జిల్లా ప్రతినిధి , జూన్ 1:**

గిరిజన ప్రాంతాల్లో రవాణా సౌకర్యాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పేర్కొన్నారు. దుగ్ధసాగరం -పుల్లేరుగుడ్డివలస-వంగరగుడ్డివలస గ్రామాల మధ్య రూ.4.13 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రహదారికి సోమవారం ఆమె శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రహదారి నిర్మాణంతో గిరిజన గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. గ్రామాల మధ్య అనుసంధానం బలోపేతం కావడంతో పాటు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కోసం ప్రజలు సులభంగా రాకపోకలు సాగించగలరని చెప్పారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు. రహదారి నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత ప్రజలకు గణనీయమైన ప్రయోజనం చేకూరుతుందని వారు అభిప్రాయపడ్డారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో కంది చంద్రశేఖర రావు



**నెల్లిమర్ల, జూన్ 1, (మనసులో మాట)**

డెంకాడ మండలం, సింగవరం గ్రామ పంచాయతీ మహంతిపేట, లెంకపేట గ్రామాలలో సోమవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా నెల్లిమర్ల నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర రావు వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తదితర బలహీన వర్గాల వారికి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అందించే పెన్షన్ కంటే అధిక శాతం, అధిక మొత్తం లో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగానూ, పారదర్శకంతో ఈ పెన్షన్ పంపిణీ అనే బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని చెప్పటంలో నాకు చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ముఖ్యంగా ఈ కార్యక్రమం ద్వారా వితంతువులు, వికలాంగులు, అదేవిధంగా వృద్ధులకు అత్యంత లబ్ధి చేకూరుతుందని. ప్రతి కుటుంబంలో వృద్ధులు ఇటువంటి ఆదాయాన్ని సేకరించలేక కుటుంబంలో జీవించడానికి కుటుంబ జీవనంలో భారంగా మారుతున్న తరుణంలో కూటమి ప్రభుత్వం నీకు తోడు నేనున్నానంటూ చేయూతనిస్తూ తనకంటూ కొంత ఆదాయాన్ని ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకం ద్వారా అందిస్తూ వారిని ఆదుకోవడం, ఆ పెన్షన్ భరోసాతో వారి మిగిలిన జీవితాన్ని సంతోషంగా గడపడం ఆనందించదగ్గ విషయం అని చంద్రశేఖర రావు తెలియజేశారు. ఎంతోమంది ఎన్టీఆర్ పెన్షన్ లబ్ధిదారులు కూటమి ప్రభుత్వానికి అభినందనలు కృతజ్ఞతాపూర్వక అభినందనలు తెలియజేయడం సంతోషకరం అని ఆయన తెలిపారు.


# దివ్యాంగులకు అదనపు ఆర్థిక సాయం లాలం భరత్



**రాంబిల్లి జూన్ 1 మనసులో మాట**

ఎన్టీఆర్ పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా యలమంచిలి నియోజకవర్గంలోని రాంబిల్లి మండల పరిధిలోని 16 గ్రామాల్లో మంచానికే పరిమితమైన దివ్యాంగులకు సోమవారం పింఛన్లు పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న రూ.6,000 ఎన్టీఆర్ పింఛన్‌తో పాటు లాలం భాస్కర్‌రావు చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఒక్కొక్కరికి రూ.1,500 చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకుడు లాలం భాస్కర్‌రావు తనయుడు లాలం భరత్ మాట్లాడుతూ, దివ్యాంగులకు ప్రభుత్వం నుంచి రూ.15 వేల పింఛన్ మంజూరయ్యే వరకు ప్రతి నెలా తమ సొంత నిధుల నుంచి రూ.1,500 చొప్పున అందజేస్తామని తెలిపారు. అవసరంలో ఉన్న వారికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు వై. చిట్టిబాబు, రవిరాజు, కాశీరావు, అజయ్, క్లస్టర్ ఇన్‌చార్జి జల్లి ఆదిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# శతాబ్దాలుగా వస్తున్న సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి...





- **మన పూర్వీకులు ఆచరించిన పద్ధతులనే మనము కూడా ఆచరిద్దాం....**
- **బిజెపిరాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, ముత్యాల వెంకటేశ్వరరావు హాజరు...**
- **బిజెపి శ్రేణులతో సందడిగా మారిన ప్రాంగణం....**

**అనకాపల్లి రూరల్, జూన్ 1 (మనసులో మాట):**

శతాబ్దాలుగా వస్తున్న సంస్కృతిసంప్రదాయాలను విధిగా పాటించి సనాతన ధర్మాన్ని గౌరవించాలని అలాగే మన పూర్వీకులు ఆచరించిన పద్ధతులను మనము కూడా ఆచరిద్దామని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్) పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, ప్రముఖ సంఘ సేవకులు, పారిశ్రామికవేత్త, బిజెపి నాయకులు ముత్యాల వెంకటేశ్వరరావురాకతో బిజెపి శ్రేణుల హర్షద్వానాలతో వేదిక ప్రాంగణం దద్దరిల్లింది. పీవీఎన్ మాధవ్, ముత్యాల వెంకటేశ్వరరావుతో ఫోటోలు తీయించుకోవడానికి బిజెపి కార్యకర్తలు, నాయకులు పోటీ పడడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాష్ట్రంలో పేరుందిన నూకాంబిక అమ్మవారు ఆలయ సమీపంలో ప్రైవేట్ ఫంక్షన్ హాలులో ఆదివారం రాత్రి బిజెపి మొదటి తరం నాయకులు, ప్రముఖ బెల్లం వర్తకులు కొణతాల శివాజీ తనయుడు రాజాబాబు తన కుమార్తె వర్షిత ఓణి ధారణ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, జనసేన పార్టీ అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ భీమరశెట్టి రామ్ కీ, ఎంపీ కార్యాలయ ఇంచార్జ్ విజయ్, గవర సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్ల సురేంద్ర, కొణతాల లక్ష్మీనారాయణ, కొణతాల రాజేంద్ర, దాడి జగన్ ప్రభాకర్, తదితర ప్రముఖులు అలాగే బెల్లం వర్తకులు వేడుకకు హాజరై వర్షితను ఆశీర్వదించి, ఆశీస్సులు అందించిన వారిలో ఉన్నారు.

# పేద ప్రజల జీవితాల్లో సంతోషమే కూటమి ప్రభుత్వ లక్ష్యం





- **రాష్ట్ర రహదారులు అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు**

**మునగపాక, జూన్ 1, మనసులు మాట**

మునగపాక మండలం లో పెన్షన్ పంపిణి కార్యక్రమం లో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగారైన ప్రగడ నాగేశ్వరావు చేతుల మీదగా మునగపాక గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు ఎస్సీ కాలనీలో మరియు యాతపేటలో మరియు తిమ్మరాజుపేట గ్రామలలో ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ పెన్షన్ పంపిణీ తో పేద ప్రజల కళ్ళల్లో ఎంతో ఆనందం కనిపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవరకార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ డొక్కా నాగభూషణం, శ్రీకాళహస్తి దేవస్థానండైరెక్టర్ బిలా స్రవంతి, జిల్లా మహిళా పార్టీ అధ్యక్షురాలు ఆడారి మంజు ,క్లస్టర్ ఇంచార్జ్ కాండ్రేగుల శంకర్ మునగపాక కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు ఉల్లూరి నర్సింగరావు, మండల ఐటీడీపీ అధ్యక్షులు పెంటకోట శ్రీరామమూర్తి, పార్టీ నాయకులు వేగి ప్రకాష్ ,తంబర్కి సాంబశివ, డొక్కా భోగేష్ తదితరులు మరియు డిసత్యనారాయణ తదితర కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారి సేవలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యులు





**నర్సీపట్నం, జూన్ 1 (మనసులో మాట)**

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. సోమవారం నాడు స్పీకర్ సతీమణి శ్రీమతి చింతకాయల పద్మావతి , టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ చింతకాయల విజయ్ డాక్టర్ సువర్ణ దంపతులు, అలాగే నర్సీపట్నం టీడీపీ పట్టణ అధ్యక్షులు శ్రీ చింతకాయల రాజేష్ దివ్యశ్రీ దంపతులు స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ పండితులు వారికి వేదాశీర్వచనం పలికి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

మనసులోమాట
KANCHARLA

# 'విశాఖ రైల్వే జోన్' సాకారం







- **12 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి ఫలితం... ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నం**
- **ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌లో ఘనంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రారంభోత్సవ కార్యక్రమం**
- **కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలోనే కల సాకారం కావడం గర్వకారణం**
- **శ్రీకాకుళం జిల్లాలో రూ.3,300 కోట్లతో 50కి పైగా ఆర్‌ఓబీల మంజూరు**
- **భావోద్వేగానికి లోనైన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు**

**ఇచ్ఛాపురం/శ్రీకాకుళం, జూన్ 1 (మనసులో మాట) :**

విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుతో ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. సోమవారం ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌లో అత్యంత వైభవంగా నిర్వహించిన రైల్వే జోన్ ప్రారంభోత్సవ అధికారిక కార్యక్రమంలో కేంద్ర మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు అత్యంత భావోద్వేగంతో మాట్లాడుతూ, విశాఖ రైల్వే జోన్ సాధన కోసం గత 12 సంవత్సరాలుగా తాను సాగించిన సుదీర్ఘ పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. గతంలో పార్లమెంట్‌లో ఈ అంశంపై అనేకసార్లు గళమెత్తానని, ఇదే ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌లో ప్రజాప్రతినిధిగా దీక్షలు కూడా చేపట్టానని పేర్కొన్నారు. "అనాడు ఒక సామాన్య ప్రజాప్రతినిధిగా ప్రజల పక్షాన నిలబడి పోరాడాను.. ఈరోజు కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న తరుణంలోనే ఆ కల సాకారం కావడం, నా చేతుల మీదుగానే ఈ జోన్ ప్రారంభం కావడం నా జీవితంలో ఎప్పటికీ మరువ లేని మహత్తర ఘట్టం" అని హర్షం వ్యక్తం చేశారు. సోమవారం నుండి విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ అధికారిక పరిపాలన ప్రారంభమైందని కేంద్ర మంత్రి వెల్లడించారు.

## పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెంపుపై సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన




**రాంబిల్లి జూన్ 1 మనసులో మాట**

రాంబిల్లి మండలంలో సీఐటీయూ మరియు ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెంపును వ్యతిరేకిస్తూ సోమవారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర నాయకుడు జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని ఆరోపించారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను నిరంతరం పెంచుతూ పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర భారం మోపుతోందని విమర్శించారు.
ధరలు తగ్గించడంలో ప్రభుత్వం విఫలమైందని, ప్రజల సమస్యలను పరిష్కరించకుండా ఉపదేశాలు ఇవ్వడానికే పరిమితమైందని ఆయన మండిపడ్డారు. ఇంధన ధరల పెరుగుదల వల్ల ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయని, నిత్యావసర వస్తువుల ధరలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయని పేర్కొన్నారు.

## దార్లపూడిలో మంచినీటి ఇక్కట్లు... ఫిర్యాదుచేసినా పట్టని అధికారులు

**ఎస్. రాయవరం, జూన్ 1,(మనసులో మాట):**



ఎస్ రాయవరం మండలం దార్లపూడి గ్రామం పిట్టల వారి వీధి లో వీధి కొళాయిలు వేసి నాలుగు సంవత్సరాలు అవుతున్నా, మంచినీటిసరఫరాజరగలేదని ఆగ్రామస్తులు అందోళన వ్యక్తంచేసారు. ఆ వీధిలో ఉన్న 30 కుటుంబాలు వారికి మంచినీరుఅందక రెండు కిలో మీటర్ల దూరం నడిచి వెళ్లి నీళ్లు తెచ్చుకోవాల్సి వస్తుందన్నారు. ఈవిషయమైజిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందిని, వారం రోజుల్లో మంచినీటి సమస్య పరిష్కారం చేస్తావని హామీ ఇచ్చారన్నారు. శనివారం జేఈ వచ్చి రేపే మీకు నీళ్లు ఇస్తామని హామీ ఇచ్చారని, దీనిపై అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్షుల పి మాణిక్యం, జాయింట్ సెక్రెటరీ సిహెచ్ మంగతాయారు సోమవారం దార్లపూడి పిట్టల వారి వీధిలో సర్వే చేయగా అక్కడ ఎటువంటి పనులు జరగలేదన్నారు. వెంటనేమంచినీటిసరఫరాకుచర్యలుతీసుకోవాలని డిమాండ్ చేసారు.

## విశాఖ రైల్వే జోన్ తో ఉత్తరాంధ్ర అభివృద్ధి



- **దక్షిణకోస్తా జోన్ తో నెరవేరిన చిరకాల వాంఛ**
- **రాష్ట్ర హోం శాఖా మంత్రి అనిత**

**నక్కపల్లి, జూన్ 1 (మనసులో మాట) :**

విశాఖపట్నం కేంద్రంగా నూతనంగా ఏర్పడిన విశాఖ రైల్వే జోన్ ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలకం కానుందని రాష్ట్ర హోం శాఖా మంత్రి వంగలపూడి అనిత ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ దక్షిణ కోస్తా రైల్వే జోన్ పేరుతో నేటి నుండి విశాఖ కేంద్రంగా నూతన రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభించడం హర్షించదగ్గ విషయం అన్నారు. విజయవాడ, గుంటూరు, గుంతకల్లు, డివిజన్లు నూతనంగా ఏర్పడిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిధిలోనికి వస్తాయన్నారు. విశాఖ కేంద్రంగా నూతన రైల్వే జోన్ ఏర్పాటుతో ఉత్తరాంధ్రుల చిరకాల వాంఛ నెరవేరిందన్నారు. రైల్వే జోన్ సాధనలో ఎన్డీఏ కీలక పాత్ర పోషించిందన్నారు. రాష్ట్ర విభజన సమయంలో విశాఖపట్నం రైల్వే జోన్ కోసం పార్లమెంటులో తెలుగుదేశం పార్టీకి చెందిన ఎంపీలు చేసిన పోరాటం మరువ లేనిదన్నారు. ప్రత్యేక జోన్ ఏర్పాటు వల్ల యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పనతో పాటు నూతన జోన్ వల్ల వచ్చే ఆదాయం రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. అదేవిధంగా జోన్ పరిధిలో నూతన రైల్వే లైన్ల ఏర్పాటు, రైళ్ల కేటాయింపు, రైల్వేకోచ్ ల నిర్మాణం కూడా జరుగుతుందన్నారు.

## ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆకస్మిక తనిఖీ

- **ఉప వైద్యా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బొడ్డేడ చంద్రశేఖర్**

**మునగపాక, జూన్ 1, మనసులో మాట**



ఇక్కడకు సమీపంలోనిప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బొడ్డేడ చంద్రశేఖర్ ఆకస్మిక తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న సేవలను, మందులు, వ్యాధి నిరోధక టీకాల వివరాలను, హెచ్.పి.వి వ్యాక్సిన్ జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అన్ని మాతృ శిశు సంరక్షణ సేవల లక్ష్యాలను శతశాతం పూర్తిచేయానని, అభ ఐడిలు అందరికీ పూర్తి చేయాలని, సంక్రమణ అసంక్రమణ వ్యాధుల సర్వే పక్కాగా చేయాలని ఆదేశించారు. ఆరోగ్య విస్తరణ అధికారులు భోగిరామ్, ఎస్.శ్రీనివాస్, ఆరోగ్య బోధకులు రామలక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ ఉమామహేష్, వైద్య సిబ్బంది గణేష్,ఇందిర,లక్ష్మీ, నాగేశ్వరరావు, రమణ, రవికుమార్, జగన్నాథరావు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యంతో చెలగాటం






**నాతవరం జూన్ 1 (మనసులో మాట)**

నాతవరం మండలం వెదురుపల్లి గ్రామంలో మంచినీళ్లు ట్యాంక్ లు పరిస్థితి ఎంత దురదృష్టకరంగా మారాయి ఎదురుపల్లి ప్రజలకు ఈ ట్యాంకుల నీలే ఆధారం ట్యాంకులు చుట్టూ పిచ్చి మొక్కలు మురికి నీరుతో ఈ ట్యాంకులు మునిగి ఉన్నాయి ఈ ట్యాంకులో నీళ్లు తాగితే ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎన్నో తలెత్తుతాయి ఈ ట్యాంకు లోని ఏ రోజు కూడా బీజింగ్ పౌడర్ వేయడం కానీ క్లీనింగ్ చేయడం కానీ జరగలేదు ఈ ట్యాంకులు చూసి ప్రజలు ఆందోళన చెందుతున్నారు . ఈ ట్యాంకుస్టు మోరిగినీరుతో నిండివండడం వల్ల దోమల ఎన్నో ఉన్నాయి ఈ నీరు తాగడం వల్ల ప్రజలకు డెంగ్యూ మలేరియా జ్వరాలు వచ్చే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా స్కూల్ బిల్డింగ్ ట్యాంకు దగ్గరగా ఉండటం వల్ల స్కూల్లో ఉన్న పిల్లలకు కూడా వ్యాధులు సోకే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దీనికి కారణం అధికారుల నిర్లక్ష్య ధోరణి వల్లే ఈ ట్యాంకుల పరిస్థితి ఎలా ఉందని అంటున్నారు దీనిపై అధికారులు వెంటనే స్పందించి ఈ మంచినీటి ట్యాంకులను క్లీనింగ్ చేయాలని కోరారు. ప్రభుత్వం లక్షలు లక్షలు పెట్టి టాంకులు కట్టిస్తే మెయింటినెన్స్ లేక ఎలా అవుతుందని అంటున్నారు

# ఎన్నాళ్లకు ఎన్నాళ్లకు అనకాపల్లి అవ కాలువకు మోక్షం






- **పూడికతీత పనులను పరిశీలిస్తున్న ఇరిగేషన్ డియి సాయి ప్రశాంతి, ఆవ కాలువ చైర్మన్ ఆడారి**

**మునగపాక, జూన్ 1, మనసులో మాట**

ఎన్నాళ్లకు ఎన్నాళ్లకు ఎన్నాళ్లకూ వెన్నెల్లె తిరిగోచ్చే చాన్నాళ్లకు అనకాపల్లి ఆవకాలవకు గత 30 సంవత్సరాలుగా పూడికపోయిన అనకాపల్లి అవకాలోకు మంచి రోజులు వచ్చాయి. అనకాపల్లి అవకాలువ పూడిక తీత పనులు ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ చొరవతో పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసి పూడికతీత పనులు చేపట్టారు. ఆక్రమణలను తొలగించుట కొరకై, పూడికపోయిన మట్టిని గట్టుకు ఇరువైపులా మట్టిని పూడ్చి గట్టు పటిష్టం చేయడానికి పనులు శ్రీకారం చుట్టారు. ఈ కాలువకు నిధులు మంజూరు చేసి వచ్చే వర్షాకాలం నాటికి పుష్కలంగా సాగునీరు పంట పొలాలకు వెళ్లే విధంగా పూడికలు తీయిస్తున్న ఎమ్మెల్యే సుందర విజయకుమార్ కు, ఆవకాలవ చైర్మన్ ఆడారి ఆనంద సన్యాసినాయుడుకు రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సోమవారం పూడికతీత పనులు చేస్తున్న ప్రాంతాన్ని ఇరిగేషన్ సాయి ప్రశాంతి, ఆవకాలవ చైర్మన్ ఆడారి ఆనంద సన్యాసినాయుడు, ఇరిగేషన్ ఏఈ ఇంద్రసేనారెడ్డి పనులను పర్యవేక్షించారు.

# జిల్లాలో సరికొత్త పారిశ్రామిక విప్లవానికి నాంది




- **ఒకే గొడుగు కింద అన్ని అనుమతులు.. ఉపాధి పథకాలు**
- **జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి**

**పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి , జూన్ 01 :**

కలెక్టరేట్ ఆవరణలో సరికొత్తగా ఏర్పాటు చేసిన 'వన్ ఫ్యామిలీ ఒన్ ఇంట్రెప్రెనేర్' (ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త) కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి, పాలకొండ సబ్ కలెక్టర్ పవర్ స్వప్నల్ జగనాథ్, జిల్లా రెవిన్యూ. అధికారి కె. హేమలత వివిధ శాఖల అధికారులతో కలిసి సోమవారం ఘనంగా ప్రారంభించారు. జిల్లాలోని ప్రతి కుటుంబం నుండి ఒక్కరు విజయవంతమైన పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా, జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో ఈ వినూత్న కేంద్రాన్ని అందుబాటులోకి తెచ్చారు.
జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా వ్యాపారాలు లేదా సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు స్థాపించాలనుకునే నిరుద్యోగులు, ఔత్సాహికులు వివిధ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా ఈ కేంద్రం ఒకే వేదికగా పనిచేస్తుందన్నారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన కాలుష్య నియంత్రణ మండలి, విద్యుత్ శాఖ, ఫ్యాక్టరీల ఇన్స్పెక్టర్, అగ్నిమాపక శాఖలతో పాటు జీఎస్టీ, రవాణా, వ్యవసాయ, ఉద్యానవన, ఐటీడీఏ, డీఆర్డీఏ వంటి అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో అవసరమైన పూర్తి సహాయ సహకారాలు, అనుమతులు ఇక్కడ లభిస్తాయన్నారు.

# అభివృద్ధి - సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం

- **రాష్ట్ర హోంశాఖా మంత్రి అనిత**



**నక్కపల్లి, జూన్ 1 (మనసులో మాట) :**

పేద ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర హోంశాఖా మంత్రి వంగలపూడి అనిత అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రజల నుండి వినతులను స్వీకరించి వారి సమస్యలను సావధానంగా అడిగి తెలుసుకున్నారు. చాలా సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. దీర్ఘ కాలికంగా పరిష్కారానికి నోచుకోని వాటిని అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత వేగంగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఒకే సమస్యకు సంబందించి సామాన్యులను పదే పదే కార్యాలయాలు చుట్టూ తిప్పించుకుంటే పాలనా యంత్రాంగంపై నమ్మకం సన్నగిల్లుతుందన్నారు. సమస్యలను పరిష్కరించడంలో అధికారులు అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కాలేజీలు చదువుచున్న విద్యార్థులకు ఫీజు రీ ఎంబర్స్మెంటు రావడం లేదని మంత్రి అనితకు మొరపెట్టుకున్నారు. అలాగే పెన్షన్లు, ఇళ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలంటూ అత్యధికంగా వినతులు వచ్చాయి. ఈ సందర్భంగా హోంశాఖా మంత్రి అనిత మాట్లాడుతూ ప్రజావేదిక ద్వారా అందిన పిర్యాదులను జాప్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని, అలసత్వం వహించే అదికారుల పై వేటు తప్పదని హెచ్చరించారు.

# సాగు భూములకు పట్టాలు మంజూరు చేయాలి

**కోటవురట్ల (మనసులో మాట) జూన్ 1**



కోటవురట్ల పంచాయతీ పరిధిలో ప్రభుత్వానికి చెందిన పారంబోకు భూమిని సాగు చేసుకుంటున్న ఎస్సీ, బీసీలకు పట్టాలు మంజూరు చేయాలని సీపీఎం నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో అనకాపల్లి కలెక్టరేట్ లో వినతిపత్రం అందజేశారు. కోటవురట్ల పంచాయతీ పరిధిలో గల రాట్నాలపాలెం, గొల్లపేట, యాతపేటకు చెందిన 66 మంది 36 ఎకరాలను సాగు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నట్లు తెలిపారు. గతంలో పట్టాలు మంజూరు కోసం అధికారులకు వినతి పత్రాలు అందజేసి ధర్నాలు కూడా చేసామన్నారు. అయినా స్పందన లేదన్నారు. ఈ భూములు సాగు చేసుకుంటున్నవారందరూ నిరుపేద కుటుంబాలకు చెందిన వారిని వివరించారు. ఇప్పటికైనా స్పందించి పట్టాలు మంజూరు చేయాలని కోరారు.

# నేడు జిల్లాలో రాష్ట్ర ఎస్.సి. కమిషన్ సభ్యుల పర్యటన : కలెక్టర్

**విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, జూన్ 1 :**

రాష్ట్ర షెడ్యూల్ కులాల కమిషన్ గౌరవ సభ్యులు రావాడ సీతారాం జూన్ 2, 3 తేదీలలో విజయనగరం జిల్లాలో పర్యటించనున్నట్లు కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. కొత్తవలస మండలం సంతపాలెం గ్రామం భోగాపురం మండలం చెరుకుపల్లి గ్రామం, గంట్యాడ మండలం కొండ తామరాపల్లి గ్రామాలకు చెందిన ఎస్సీ రైతులు తమ భూములకు సంబంధించి ఎదుర్కొంటున్న ఆక్రమణలు, రీ సర్వే వంటి సమస్యలపై వాస్తవాలను తెలుసుకునేందుకు కమిషన్ సభ్యులు స్వయంగా పర్యటించి, క్షేత్ర సాయిలో ఎస్.సి. కమిషన్ విచారణ చేయనున్నదని కలెక్టరు తెలిపారు. జూన్ 2న మంగళవారం ఉదయం 10.30 గంటలకు కొత్తవలస తహసిల్దారు ఆఫీసుకు చేరుకొని



ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.00 వరకు షెడ్యూల్డ్ కులాల ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5వరకు గంట్యాడ మండలం కొండతామరపల్లి గ్రామంలో ఫిర్యాదులపై వాస్తవాలను తెలుసుకొనేందుకు కమిషన్ సభ్యులు స్వయంగా పర్యటించి క్షేత్ర స్థాయిలో విచారణ జరుపుతారని తెలిపారు. జూన్ 3న బుధవారం ఉదయం 10.30గంటలకు భోగాపురం తహసిల్దారు ఆఫీసుకు చేరుకొని 10.30 నుండి మధ్యాహ్నం 1వరకు తహసిల్దారు ఆఫీసు భోగాపురంలో షెడ్యూల్డ్ కులాల ప్రజల నుండి వినతులు మరియు ఫిర్యాదులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 గంటల వరకు భోగాపురం మండలం చెరుకుపల్లి గ్రామంలో ఫిర్యాదులపై వాస్తవాలను తెలుసుకొనేందుకు కమిషన్ సభ్యులు స్వయంగా పర్యటిస్తారని తెలిపారు. జిల్లాలోని సంబంధిత శాఖల అధికారులు రాష్ట్ర ఎస్.సి కమిషన్ సభ్యులు పర్యటన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# నగర పంచాయతీ 7వ వార్డు లో ఆపరేషన్ క్లీన్ స్వీఫ్





- **కమిషనర్ అప్పలరాజు ఆధ్వర్యంలో**

**నెల్లిమర్ల, జూన్ 1, (మనసులో మాట)**

నెల్లిమర్ల నగర పంచాయతీ ఏడవ వార్డు లో సోమవారం ఆపరేషన్ క్లీన్ స్వీప్ కమీషనర్ కిల్లానా అప్పలరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. నెల్లిమర్ల నగర పంచాయితీకి నూతన కమీషనర్ గా సోమవారం పూర్తి బాధ్యతలు చేపట్టిన నాడే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆపరేషన్ క్లీన్ స్వీప్ రెండవ వారం కార్యక్రమం ద్వారా నగర పంచాయతీ ఏడవ వార్డులో మురుగు కాలువలలో మురికి పోయి ఉన్న పూడికలను తొలగించి,తద్వారా వాటి నుంచి వెలువడే దుర్వాసనల బారి నుంచి మోక్షం కల్పించిన కమిషనర్ కి స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు. పలు శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు అనేక ప్రాంతాలలో వారి యొక్క విధులను నిర్వహిస్తూ వేరొక ప్రాంతానికి బదిలీలు కావడం సర్వసాధారణమే అయినప్పటికీ, అధికారులు తమ తమ శాఖల ద్వారా నిర్వర్తించే కర్తవ్య లక్ష్యాలు మాత్రమే వారి యొక్క మంచి, చెడు అన్నదానిపై స్థానిక ప్రజల మనసులలో చోటు చేసుకుంటాయి. ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం ద్వారా ప్రస్తుతం 7వ వార్డు స్థానిక ప్రజలలో కొత్త కమీ షనర్ అప్పలరాజు పై కొంతమేర ఆశాభావాలు వ్యక్తమవుతున్నప్పటికీ, మరి కొంతమంది స్థానికులు మాత్రం ఇది కేవలం ఆరంభం మాత్రమే అంటున్నారు!!

# దళితుల భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు చేపట్టాలని పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు

**నర్సీపట్నం రూరల్, జూన్ 1, (మనసులో మాట) :**

నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ పరిధిలోని నాతవరం మండలంలో దళితుల భూములను కబ్జాకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు సోమవారం పీజీఆర్ఎస్ లో ఫిర్యాదు చేశారు. నాతవరం మండలం గన్నవరం మెట్ట సర్వేనెం 182 లో 50 సెంట్లు నిరుపేద దళితుల భూమిని కబ్జా కి గురి చేస్తున్న వారిపై



చట్టపరమైన చర్యలు చేపట్టాలని దళితులమైన మాకు రక్షణ కల్పించాలని గన్నవరం మెట్ట గ్రామస్తులు కొప్పల సూరిబాబు, కొప్పల అప్పలకొండ నర్సీపట్నం ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. ఈ భూమిని ఎంబి పట్నం గ్రామానికి చెందిన కొందరు కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదు చేశారు. కావున మాభూమి మాకు ఇప్పించి మాకు రక్షణ కల్పించాలని బాధితులు ఫిర్యాదులో కోరారు.

# చట్టసభల్లో మహిళలకు 33%రిజర్వేషన్ టిడిపి ప్రవేశపెట్టడం అభినందనీయం



- **అనకాపల్లి జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు హర్షం**

**మునగపాక, జూన్ 1, మనసులో మాట**

ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన హైబ్రిడ్ విధానంలోని మహానాడు కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చట్టసభల్లో మహిళలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ 33% రిజర్వేషన్ అమలు చేయడం కోసం మహానాడులో నిర్ణయించడం మహిళల్లో ఎంతో ఆనందం నింపిందని జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు హర్షం వ్యక్తం చేశారు. తిమ్మరాజుపేటలో మహిళతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి మహిళల కోసం తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ఆమె వివరించారు. ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఇంటింటికి పెన్షన్, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, అన్నా క్యాంటీన్లు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు అనేక కార్యక్రమాలు ముఖ్య మంత్రి సారధ్యంలో నిర్వహించడం జరుగుతుందని, మహిళా బిల్లును కేంద్రంలో ప్రవేశపడితే దేశంలోని పార్టీలన్నీ మద్దతిచ్చిన కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించడం వల్ల బిల్లు ఆగిపోయిందని, బిల్లుతో సంబంధం లేకుండా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ సారధ్యంలో 33% రిజర్వేషన్ కల్పిస్తూ మహానాడులోతీర్మానించడం రాష్ట్రవ్యాప్తంగా మహిళల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయని మంజుఅన్నారు.

# మహిళా అదృశ్యం..

**విశాఖపట్నం, మనసులోమాట, జూన్ 1:**



ఇంటి నుండి బయటకు వెళ్లిన మహిళ అదృశ్యమైన సంఘటన కంచరపాలెం పరిధిలో చోటుచేసుకుంది. సోమవారం పోలీసులు అందించిన వివరాల మేరకు, స్థానిక ఐటిఐ జంక్షన్ సమీపంలో నివాసం ఉంటున్న పెద్దాడ నీలవేణి(46) వివాహమై కుమారుడు ఉన్నారు. భర్త చనిపోవడంతో ప్రస్తుతం కొడుకుతో ఆమె ఉంటున్నారు. అయితే నిత్యం కుమారుడు మద్యం సేవించి నీలవేణిని తిడుతూ దాడి చేస్తుండడంతో తీవ్ర మనస్తాపానికి గురై గత ఏడాది నబంర్ 11న ఇంటి నుండి బయటకు వెళ్లి అదృశ్యం అయినట్టు పోలీసులు గుర్తించారు. ఆమె కోసం అప్పుడు నుంచి బంధువుల ఇళ్ల వద్ద, చుట్టుపక్కల ప్రాంతాల్లో కుటుంబ సభ్యులు వెతికినా ప్రయోజనం లేకపోవడంతో వారు స్థానిక పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. సీఐ కే రవికుమార్ ఆధ్వర్యంలో కంచరపాలెం హెచ్ సీ వి అబద్ధం కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# వైభవంగా ముగిసిన పద్యనాటకోత్సవాలు



**విజయనగరం టౌన్, జూన్ 1, (మనసులో మాట) :**

పట్టణంలోని కొత్త పేట ఆర్య సోమయాజుల కాశీపతిరావు స్మారక భవనం ధవళ కనక వేదికపై గత నాలుగు రోజులుగా జరుగుతున్న పద్యనాటకోత్సవాలు వైభవంగా ముగిశాయి. ఎపి రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శ్రీ శారదా కళా నికేతన్ విజయవాడ ఆధ్వర్యంలో ముందుగా సీనియర్ రంగస్థల కళాకారిణి పసుమర్తి కనక మహాలక్ష్మి రావణబ్రహ్మ ఏకపాత్రాభినయం చేసి ప్రేక్షకుల కరతాళధ్వనులు అందుకున్నారు. 76ఏళ్ళ వయసులో కూడా గంభీరమైన పదోఛ్ఛారణలతో నటించడం విశేషంగా కొనియాడారు. అనంతరం సత్యహరిశ్చంద్ర నాటకంలోని కాటిసీను ప్రదర్శిత మైంది. సీనియర్ నటుడు సుధాకర్ పట్నాయక్ కాటికాపరిగా హ్రుదయవిదారకరమైన పద్యాలు , సంభాషణ లతో ప్రేక్షకులకు కంటతడి పెట్టించారు. హరిశ్చంద్రుని భార్య చంద్రమతి పాత్రలో బలిజిపేటకు చెందిన ఉమాదేవి నటనతో కాటిసీను ఘట్టాన్ని రక్తి కట్టించడంలో తనవంతు కృషి చేశారు.

---

## విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు..



- **కృతజ్ఞతలు తెలిపిన రైల్వే జోన్ సాధన సమితి కన్వీనర్ జె వి సత్యనారాయణమూర్తి**

**విశాఖపట్నం, మనసులోమాట , జూన్ 1:**

నాలుగు దశాద్దాలుగా ఉత్తరాంధ్ర ప్రజలు, అన్ని రాజకీయ పార్టీలు, విద్యార్థి, యువజన, మహిళా సంఘాలు, ప్రజాస్వామ్యం వాదుల కృషి, అన్ని రాజకీయ పార్టీలతో ఏర్పాటు చేసిన రైల్వే జోన్ సాధన సమితి పోరాట ఫలితంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ సోమవారం నుండి విశాఖ కేంద్రంగా కార్యకలాపాలు ప్రారంభం కావడంతో ఉద్యమంలో పాల్గొన్న వారందరికీ రైల్వే జోన్ సాధన సమితి కన్వీనర్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జె వి సత్యనారాయణమూర్తి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా అల్లిపురంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రైల్వే జోన్ సాధన సమితిలో అన్ని పార్టీల ముఖ్య నాయకులు టీడీపీ సీనియర్ నాయకుడు స్వర్గీయ కింజరాపు ఎర్రం నాయుడు, అప్పటి టీడీపీ అర్బన్ అధ్యక్షులు, ఇప్పటి శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, పివిజిఆర్ నాయుడు గణబాబు, వంశీ కృష్ణశ్రీనివాస్, రైల్వే జోన్ సాధన కోసం అన్ని రకాలైన సమాచారం ఎప్పటి కప్పుడు అందించిన రైల్వేలో పనిచేసి రిటైర్ అయిన రైల్వే రామారావుగా పిలువబడే రామారావు ప్రత్యక్షంగా పరోక్షంగా జోన్ సాధన కోసం కృషి చేశారన్నారు. పౌర సమాజానికి ఉపయోగపడే సమస్యలపై అందరం రాజకీయాలకు అతీతంగా కలిసి పని చేస్తే తెలిపే విజయం ఈ రైల్వే జోన్ సాధన ఉద్యమం అని ఆనందం వ్యక్తం చేశారు.

# వినతుల పరిష్కారంలో ఆలసత్యం వహిస్తే సహించేదిలేదు : జేసీ

**విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, జూన్ 1:**



స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (పిజిఆర్ఎస్), 'రెవెన్యూ క్లినిక్' కార్యక్రమాలకు విశేష స్పందన లభించింది. జిల్లా నలుమూలల నుండి ప్రజలు తరలివచ్చి తమ సమస్కలపై వినతి పత్రాలు, ఫిర్యాదులను అధికారులకు అందజేసారు. పిజిఆర్ఎస్/రెవెన్యూ క్లినిక్ వినతులపై ఫోకస్: పిజిఆర్ఎస్/రెవెన్యూ క్లినిక్కు అందిన మొత్తం 214 వినతులు నమెదుకాగా అందులో అత్యధికంగా 114 రెవెన్యూ శాఖవే ఉన్నాయి. పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ వినతుల పరిష్కారంలో వేగంవంతంగా పనిచేయాలని, పెండింగు వినతులను పరిష్కరించిన వెంటనే డిస్పోజ్ చేయాలని జిల్లా జాయింటు కలక్టరు సేతు మాధవన్ అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ వినతుల పరిష్కారంలో ఆలసత్యం వహిస్తే సహించేది లేదని, వినతులపై సత్వర చర్యలు చేపట్టాలని, రెవెన్యూ సమస్యలు, భూ, సర్వే సమస్యలు వెంటనే పరిష్కరించాలని జిల్లా జాయింటు కలక్టరు ఆదేశించారు. ఎప్పటికప్పుడు పిజిఆర్ఎస్ వినతులను అన్ లైను ద్వారా వెబ్ సైట్ లో చెక్ చేసుకొని, అధికారులు వినతులు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

# పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వంకట్టుబాటు



- **ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో జనసేన నేత బొడ్డేడ అప్పలనాయుడు**

**మునగపాక, జూన్ 1, మనసులో మాట**

ఎలమంచిలి నియోజకవర్గంమునగపాక గ్రామంలోని ఎన్టీఆర్ కాలనీ, పల్లపు వీధిలో గ్రామాల్లో పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నేత బొడ్డేడ అప్పలనాయుడు, టిడిపి యువ నాయకులు, దాడి అప్పలనాయుడు, కోరుకొండ రాంప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూఅర్హులైన లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ పంపిణీ చేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై విశ్వాసాన్ని పెంపొందించారు.

పేద ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వంఎప్పటికీ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.

# దళితుల భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు చేపట్టాలని పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు

**నర్సీపట్నం రూరల్, జూన్ 1, ( మనసులో మాట) :**



నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ పరిధిలోని నాతవరం మండలంలో దళితుల భూములను కబ్జాకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు సోమవారం పీజిఆర్ఎస్ లో ఫిర్యాదు చేశారు. నాతవరం మండలం గన్నవరం మెట్ట సర్వేనెం 182 లో 50 సెంట్లు నిరుపేద దళితుల భూమిని కబ్జా కి గురి చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని దళితులమైన మాకు రక్షణ కల్పించాలని గన్నవరం మెట్ట గ్రామస్తులు కొప్పల సూరిబాబు, కొప్పల అప్పలకొండ నర్సీపట్నం ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. ఈ భూమిని ఎంబి పట్నం గ్రామానికి చెందిన కొందరు కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదు చేశారు. కావున మాభూమి మాకు ఇప్పించి మాకు రక్షణ కల్పించాలని బాధితులు ఫిర్యాదులో కోరారు.

# పారిశ్రామిక పార్కుల్లో మౌలిక సదుపాయాలు

## : మంత్రి కొండపల్లి శ్రీనివాస్





**విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, జూన్ 1:**

పరిశ్రమల స్థాపన, మనుగడకు అనుగుణంగా మౌలిక వసతులను కల్పించి జిల్లాలోని పారిశ్రామిక పార్కులను తీర్చిదిద్దాలని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై సాధికారతా సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. ఆయన ముందుగా బొండపల్లి మండలం కొండకిండాంలో నిర్మితమవుతున్న ఎంఎస్ఎంఈ పార్కును సందర్శించారు. అక్కడి పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్లాన్‌లో కొద్దిపాటి మార్పులు చేయాలని సూచించారు. విజయనగరంలోని తన క్యాంపు కార్యాలయంలో జిల్లాలోని పారిశ్రామిక పార్కుల పరిస్థితి, ఎంఎస్ఎంఈ పార్కుల పురోగతిపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్షించారు. విటి అగ్రహారం, నెల్లిమర్ల, కంటకాపల్లి, బొబ్బిలి పారిశ్రామిక పార్కుల వారీగా ప్రస్తుతం నడుస్తున్న యూనిట్లు, అక్కడి సమస్యలను తెలుసుకున్నారు. విటి అగ్రహారం పార్కులో విద్యుత్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, నెల్లిమర్ల పార్కులో విద్యుత్ ఓల్టేజ్ సమస్య, అప్రోచ్ రోడ్డును విస్తరణ, కంటకాపల్లి పార్కుకు రహదారి, బొబ్బిలి పార్కులో ఓల్టేజి సమస్య, మూతపడ్డ పరిశ్రమలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ పారిశ్రామిక అభివృద్ధిలో ఇండస్ట్రియల్ పార్కులు, ఎంఎస్ఎంఈ పార్కులు ఎంతో కీలకమన్నారు. వీటిద్వారానే ఎక్కువమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు.

## ప్రతి నెల ఒకటవ తేది న పెన్షన్ ల పండగ : వైస్ ఏం. పి. పి. గౌరు

**బొబ్బిలి, జూన్ 1,(మనసులో మాట)**

బాడంగి మండలం లక్ష్మీపురం పంచాయతీ ఎరుకల పాకలు గ్రామంలో పాలవలస గౌరు వైస్ ఎంపీపీ, రాష్ట్ర టిడిపి ఎస్టి సెల్ జనరల్ సెక్రటరీ, ఏపీ ఎరుకల సేవా సంఘం అధ్యక్షులు (విజయనగరం జిల్లా )మరియు లక్ష్మీపురం మాజీ సర్పంచ్ పాలవలస పార్వతి వారి ఆధ్వర్యంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా పాలవలస గౌరు మాట్లాడుతూ వితంతు వృద్ధాప్య దివ్యంగులు మరియు వికలాంగుల పెన్షన్లను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్ డబ్బులు పెంచడంతోపాటు అధికారులు ప్రతినెల ఒకటో తారీకు ఉదయం 6 గంటల నుంచి పెన్షన్ దారుల ఇంటి వద్దకు వెళ్లి వారి చేతికి డబ్బులు పంచుతూ ఉంటే వారి కళ్ళల్లో ఆనందం సంతోషం ఒక ఆర్థిక భరోసా నిరుపేద వృద్ధులు వితంతువులు మహిళలు వారి కుటుంబల్లో ప్రతినెలా పండగ వాతావరణం కనిపిస్తుందని కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శారద్యం లో ప్రతి నెల ఇది ఒకటవ తేది న పెన్షన్ ల పండగ అని అన్నారు..




## మరుపాక దుర్వాసనతో వండుకున్నది తినలేని పరిస్థితి

**రావికమతం జూన్ 1 (మనసులో మాట) :**

రావికమతం మండలం మరుపాక లో రోడ్లు, డ్రైనేజి లు లేక గ్రామం మొత్తం కంపు కొడుతుందని గ్రామస్తులు ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ రాజు కు పిర్యాదు చేసేరు. పెన్షన్ పంపిణి కి మంగళవారం ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా బురద తో నిండిన కంపు కొడుతున్న వీధులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ గ్రామంలో త్రాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉందని తోచినప్పుడు కుళాయిలకు నీరు సరఫరా చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. కొన్ని వీధుల్లో రోడ్లు లేకుండా డ్రైనేజీలు నిర్మించడం వలన వాడుకనీరు రోడ్లపై నిలిచిపోతుందని వివరించారు. పారిశుధ్య పనులు అంతంత మాత్రమేనన్నారు. గడిచిన కొంతకాలంగా తమ గోడు పట్టించుకునే నాథుడే కరువయ్యారని వండుకున్న అన్నం తినలేకపోతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. దుర్వాసన వెదజల్లుతున్న వీదుల్లో ఎమ్మెల్యే స్వయంగా పర్యటించారు. మహిళలు కష్టాలకు చలించిన ఆయన తక్షణం గ్రామంలోని రోడ్లు, డ్రైనేజీ, త్రాగు నీటి సరఫరా అభివృద్ధికి ప్రతిపాదనలు తయారు చేసి శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తీసుకు రావాలని గ్రామీణ నీటి సరఫరా విభాగ ఏఈ భగవంతురావు, పంచాయతీ అభివృద్ధి అధికారి రవికుమార్ లకు ఆదేశాలు జారీ చేశారు



# స్వామీజీలపై వ్యాఖ్యలను ఖండించిన

## అట్లూరి నారాయణరావు మండిపాటు




**విశాఖపట్నం, మనసులోమాట, జూన్ 1:**

ఇటీవల స్వామీజీలు, సాధువులపై వైసీపీ నేత కరుణాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఏపీ సాధు పరిషత్ గౌరవ అధ్యక్షులు అట్లూరి నారాయణరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం డాబా గార్డెన్స్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ

హిందూ వ్యతిరేక భావజాలం తో వైసీపీ పుట్టిందని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు వైసీపీని 11కి పరిమితం చేసినా వైసీపీ నాయకులకు బుద్ధి రావడం లేదన్నారు.

దళిత హిందూ సోదరుల రిజర్వేషన్ల కోసం

ఢిల్లీలో కె జి బాలకృష్ణన్ కమిషన్ ను కలవనున్నామని చెప్పారు. ఎన్ డి ఏ ప్రభుత్వంలో తిరుమలలో సామాన్య ప్రజలకు పెద్ద పీఠ వేస్తున్నారన్నారు. హిందూ దేవాలయాలపై వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఏపీ సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాసానంద సరస్వతి మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి లేకుండా చేయడానికి వైసిపి అనేక దురాగతాలు చేసిందన్నారు.

వైసీపీ పాలనలో చీకటి జీఓలు తీసుకొచ్చి దేవాలయాల భూములు కొట్టేయాలని చూశారని ఆరోపించారు.

విజయసాయిరెడ్డి కనుసన్నలలో మాన్సస్ భూములను మింగేసారన్నారు. వెంకటేశ్వర స్వామి పై బురద జల్లే పనిని కరుణాకర్ రెడ్డి భుజాలపై వేసుకున్నారని ఆరోపించారు.

టీటీడీపై కరుణాకర్ రెడ్డి అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని సూచించారు. కరుణాకర్ రెడ్డి మమ్మల్ని దొంగ స్వామీజీలు అంటూ, తమపై రాజకీయాలను అపాధిస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో హిందూ సమాజంపై జరిగిన దాడులపై ఈ నెల 11న సాధువులతో తిరుపతిలో సమావేశం నిర్వహించనున్నామని తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఏడు వినతులు



**విజయనగరం టౌన్, జూన్ 1 (మనసులో మాట) :**

స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఏడు వినతులు వచ్చాయి. వాటిని కమిషనర్ బాలస్వామి ఆదేశాల మేరకు ఈఈ ప్రసాదు స్వీకరించారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 2, ప్రజారోగ్య విభాగానికి సంబంధించి 3, ప్రణాళిక విభాగానికి సంబంధించి 2 వినతులు వచ్చాయి. వాటి పరిష్కారానికి తగు చొరవ చూపాలని కమిషనర్ బాలస్వామి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ రమణమూర్తి పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో అందరికీ సంక్షేమ ఫలాలు ఎంపీపీ శేషు



**యలమంచిలి టౌన్,జూన్ 1,మనసులో మాట,**

కూటమి పాలనలో అర్హులైన నిరుపేద ప్రజలకు సంక్షేమ ఫలాలు సమృద్ధిగా అందజేయడం జరుగుతుందని మండల పరిషత్ అధ్యక్షులు రాజాన సూర్య చంద్ర శేషగిరిరావు (శేషు) అన్నారు. మండలంలో సోమవారం జరిగిన పలు సంక్షేమ కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు అందజేశారు.మండలం పి.ఎన్.ఆర్.పేట గ్రామానికి చెందిన మొగ్గా మాణిక్యం నూతనంగా వితంతు పెన్షన్ అందజేశారు.ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రాజాన సూర్య చంద్ర శేష గిరి రావు (శేషు) తన చేతుల మీదుగా లబ్ధిదారురాలికి పెన్షన్ నగదును పంపిణీ చేశారు. అనంతరం పి.ఎం. అజయ్ పథకం కింద కృష్ణాపురం గ్రామానికి చెందిన ఎస్.సి. సూర్య స్వయం సహాయక సంఘం సభ్యురాలు పిల్లి సింహాచలం కి రూ. 1.00 లక్షల రూపాయలు విలువచేసే యూనిట్, 50 వేలు విలువ చేసే ఫోటో స్టూడియోను ప్రారంభించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. లబ్ధిదారులు ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్థిరపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి. దీపిక, ఏ.ఓ. శ్రీనివాస్, డిప్యూటీ ఎంపీడీవో అనంత్ నాగ్, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నాని, రుక్మిణిపురం టీడీపీ నాయకులు కాళ్ల రాజు, నాయుడు, జనసేన పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆక్రమణలు తొలగించండంటూ సబ్ కలెక్టర్ కి ఫిర్యాదు



**పాలకొండ, జూన్ 1మనసులో మాట:**

మండలం తంపటాపల్లి గ్రామానికి చెందిన బుడుమూరు రాము ప్రభుత్వ భూమిని ఆక్రమించి కాలువను కప్పేసి గోడను నిర్మించేసారంటూ సోమవారం స్పందన కార్యక్రమంలో అదే గ్రామానికి చెందిన బుడుమూరు రెయ్యమ్మ, వన్నల దుర్గమ్మ ఫిర్యాదు చేశారు.వెంటనే స్పందించిన సబ్ కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు.

తంపటాపల్లి గ్రామంలో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి కాలువ కప్పేసి గోడను నిర్మించారంటూ గ్రామపంచాయతీ అధికారికి ఫిర్యాదు చేసినందుకు మాపై కక్ష పెట్టుకొని మా పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి నానా దర్భాసులాడుతూ మమ్మల్ని బెదిరిస్తున్నారు అంటూ సోమవారం స్పందన కార్యక్రమంలో అదే గ్రామానికి చెందిన బుడుమూరు రెయ్యమ్మ, వన్నల దుర్గమ్మ ఎస్పీకి ఫిర్యాదు చేశారు తాము భర్తలును కోల్పోయి విధవ రాళ్లు మని నా అనుకునే వారు మాకు లేరని తమ గోడును తెలియ చేశారు వెంటనే స్పందించిన ఎస్పీ మీకు తగు రక్షణ కల్పించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ఒక రోజు శిక్షణ






- **రుచికరంగా, పరిశుభ్రంగా వంటకాలు వండాలని అధికారుల సూచన**

**నెల్లిమర్ల, జూన్ 1, (మనసులో మాట )**

పాఠశాల విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతగా, రుచికరంగా ఉండటమే లక్ష్యంగా భోగాపురం మండల పరిషత్ సమావేశ భవనంలో సోమవారం భోజన నిర్వాహకులకు ఒక రోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి బి. రమణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణలో మండలంలోని వివిధ పాఠశాలల వంట సిబ్బంది పాల్గొన్నారు.

**డొక్కా సీతమ్మ పథకం అమలే లక్ష్యం**

ఈ సందర్భంగా ఎంఈఓ బి. రమణమూర్తి మాట్లాడుతూ.. మండలంలోని 71 పాఠశాలల్లో అమలవుతున్న 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' పై భోజన నిర్వాహకులకు, హెల్పర్లకు ప్రత్యేక అవగాహన కల్పించినట్లు తెలిపారు. రానున్న విద్యా సంవత్సరంలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన, పోషకాలతో కూడిన భోజనాన్ని అందించాలని స్పష్టం చేశారు.

వంటకాల తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించడంతో పాటు, వంటలు వండే ప్రాంతాన్ని అత్యంత పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ప్రత్యేకంగా సూచించారు. విద్యార్థుల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

**సమీక్షా సమావేశాన్ని పరిశీలించిన ఎంపీడీవో**

ఈ శిక్షణా మరియు సమీక్షా సమావేశాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) డి. స్వరూపరాణి సందర్శించారు. వంట సిబ్బందికి ఇస్తున్న శిక్షణ తీరును ఆమె పరిశీలించి, పలు సూచనలు చేశారు. విద్యార్థులకు మెరుగైన సేవలందించడంలో వంట నిర్వాహకుల పాత్ర కీలకమని ఆమె కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మరో ఎంఈఓ బి. చంద్రమౌళి, మండల రిసోర్స్ పర్సన్ బెహరా శ్రీనివాసరావుతో పాటు మండలంలోని పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పథకాలు అమలు చేయాలి

- **సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము**

**అచ్యుతాపురం జూన్ 1 మనసులో మాట.**




భవన నిర్మాణ కార్మికుల సమావేశాలు తిమ్మరాజుపేట, కొండకర్ల, దోసూరు, అచ్చుతాపురం గ్రామంలో జరిగాయి .ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము,కె. సోము నాయుడు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేయాలని సంవత్సరాలుగా పోరాడితే నేడు సంక్షేమ బోర్డు ని పునరుద్ధరణ చేశారు కానీ భవన నిర్మాణ కార్మికులకు అందవలసిన 11 రకాల సంక్షేమ పథకాలు నేడు వివాహ కానుక పథకం, ప్రసూతి సహాయ పథకం, సహజ మరణ సహాయ పథకం ,అంత్యక్రియల ఖర్చు సహాయం పథకం వంటివి మాత్రమే అమలు చేస్తున్నారు గతంలో ప్రమాదవశాత్తు గాయాలు పాలైన ,మృతి చెందిన నష్ట పరిహారం ఇచ్చేవారు నేడవి ఆపివేశారు నాలుగు మాత్రమే అమలు చేయడం అన్యాయమని, భవన నిర్మాణ కార్మికులకు అందరికీ సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ బోర్డు కార్డులు ఇచ్చి పాతవి రెన్యువల్స్ చేయాలని పెండింగ్ క్లైములు మంజూరు చేయాలని ,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వలన రోజురోజుకీ పెట్రోల్, డీజిల్ ,గ్యాస్ వంటి ధరలు పెరగడంతో నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని కార్మికులు వేతనాలు పెరగడంలేదనివెంటనేఇటువంటి విధానాలు స్వస్తి చెప్పి ప్రజా అనుకూల విధానాల అవలంబించాలని కోరారు.

# పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**చీడికాడ, జూన్ 1, మనసులో మాట**

పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు మండల లో అప్పలరాజు పురం గ్రామంలో నూతనంగా మంజూరైన పింఛనులును ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సోమవారం పంపించేశారు చిన్నంంనాయుడు సోమవారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ గత



ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వితంతు వృద్ధులకు 4వేలు పింఛను వికలాంగులకు ఆరువేలు పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు అనంతరం 70 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లును ఆయన ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ జయమ్మ ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రీనివాసరావు మండల టిడిపి అధ్యక్షులు చిన్నంనాయుడు కోనాం రిజర్వాయర్ ప్రాజెక్టు వైస్ చైర్మన్ కె చిన్నంనాయుడు టిడిపి నాయకులు గవి రెడ్డి జగన్నాథం శ్రీనివాసరావు తేడా కృష్ణ పాల్గొన్నారు

KANCHARLA మనసులో మాట

# జిల్లాకు అరుదైన గౌరవం: ఉపాధిహామీలో దేశంలోనే అగ్రస్థానం

- **జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి**

**పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి , జూన్ 1 :**



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో పార్వతీపురం మన్యం జిల్లా దేశంలోనే అగ్రస్థానంలో నిలిచి సరికొత్త రికార్డు సృష్టించింది. జిల్లాలో రికార్డు స్థాయిలో 10 లక్షల మార్కును దాటి (ఇంకుడు గుంతలు, వివిధ ఉపాధి పనులు) దేశంలోనే రెండవ స్థానంలో నిలిచి, ఘనత సాధించినట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి వెల్లడించారు. సోమవారం నిర్వహించిన ఒక సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ తీవ్రమైన ఎండలు మండుతున్నప్పటికీ, జిల్లాలోని చెరువుల్లో మే నెల దాటినా ఇంకా పుష్కలంగా నీరు ఉండటంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ అద్భుత ప్రగతికి కారణమైన పీడీ డ్వామా , క్షేత్రస్థాయి బృందాన్ని, ఉన్నతాధికారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇదే ఉత్సాహంతో మున్ముందు మరిన్ని మంచి ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు.

**ఆలయాల పరిసరాల్లో ప్లాస్టిక్ నిషేధం..**

దేవాలయాల ముందర, పరిసరాల్లో ఎక్కడా వ్యర్థాలు, ప్లాస్టిక్ లేకుండా కఠిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆలయ పరిసరాల్లో పూర్తిగా ప్లాస్టిక్ ను నిషేదించాలన్నారు. ఆధ్యాత్మిక ప్రదేశాలను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పరిశుభ్రమైన వాతావరణంలో ఆలయాలకు విచ్చేసే భక్తులకు ప్రశాంతత కలగాలని హితవు పలికారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, ప్రత్యేక ఉప కలెక్టర్ ఎస్. దిలీప్ చక్రవర్తితో పాటు పలువురు జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమము అభివృద్ధి కూటమి లక్ష్యం

**గాజువాక (మనసులోమాట )జూన్ 1**



సంక్షేమం అభివృద్ధియే కూటమి లక్ష్యం అని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాక 70వ వార్డు టీవీఎన్ కాలనీ లో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎలాంటి ప్రతికూల పరిస్థితులు ఉన్న ప్రతినెల 1వ తేదీన అర్హులందరికీ ఎన్టీఆర్ ఆసరా పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. సంక్షేమం అభివృద్ధి దిశగా రాష్ట్రంలో కూటమి పాలన అడుగులు వేస్తుందని అన్నారు. లబ్ధిదారులకు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ మొత్తాన్ని పెంచి కూటమి ప్రభుత్వము అందజేస్తుందని అన్నారు. కార్యక్రమంలో వార్డ్ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు చట్టి గోపి, ప్రధాన కార్యదర్శి కొయిలాడ శంకర్రావు,. జనసేన నాయకులు శ్రీకాంత్, బిజెపి నాయకులు కృష్ణంరాజు,క్లస్టర్ ఇంచార్జ్ రోమాల శ్రీను, ఆడారి రామకృష్ణ, బొడ్డేటి రమణ, అయినంపూడి వేణు, ఎస్ అప్పలరాజు వార్డు నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలి: గంట్యాడ ఏవో బి శ్యాం కుమార్

**గంట్యాడ, జూన్ 1 ( మనసులో మాట):**



రైతులు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకోవాలని సోమవారం గంట్యాడ మండల వ్యవసాయ అధికారి బి శ్యామ్ కుమార్ సూచించారు. గంట్యాడ లోని తన కార్యాలయంలో మాట్లాడుతూ, విత్తన శుద్ధి చేసుకోవడం వల్ల అగ్గి తెగులతో పాటు వివిధ రకాల తెగులు రాకుండా నియంత్రించవచ్చని ఆయన చెప్పారు. రైతులు రాయితీ వరి విత్తనాలతో పాటుగా సూడోమోనాస్ విత్తన శుద్ధి మందును తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్యాం కుమార్ సూచించారు. విత్తన శుద్ధి మందు గంట్యాడ మండల పరిధిలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచుతామని చెప్పారు. వరి విత్తనాలు నాటడానికి రెండు రోజులు ముందు విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు.

# పింఛన్లు పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి

## కొండపల్లి శ్రీనివాస్



**గంట్యాడ, జూన్ 1 ( మనసులో మాట):**

గంట్యాడ మండలంలోని గింజేరు గ్రామంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర సూక్ష్మ మధ్య చిన్న తరహా పరిశ్రమలు సెర్ప్ ఎన్ఆర్ఐ సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పింఛన్దారుల ఇళ్లకు వెళ్లి వారికి పింఛన్ మొత్తాలను రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పింఛన్దారుల యోగక్షేమాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గజపతినగరం నియోజకవర్గ పరిశీలకురాలు బి అర్చన, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ పాణి, ఎంపీడీవో ఆర్ వి రమణమూర్తి, గంట్యాడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొండపల్లి భాస్కర్ నాయుడు, రాష్ట్ర కొప్పుల వెలమ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అల్లు విజయ్ కుమార్, టిడిపి సీనియర్ నాయకులు రంధి చిన్న రాము నాయుడు, బూడి గాంధీ, రంధి రాము నాయుడు వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల స్థాయి అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా 62,34,445 మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. జూన్ నెలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు రు. 2,728 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. కొత్తగా జూన్ నుంచి 5606 స్పౌజ్ పెన్షన్లు మంజూరు చేశామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు . ఈ లబ్ధిదారులకు ప్రత్యేకంగా 2.24 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఇప్పటి వరకు పెన్షన్ల కోసం రికార్డు స్థాయిలో రూ. 65,886.57 కోట్లు విడుదల చేశామని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చెప్పారు.

# ప్రశాంత ద్యానం మనిషికి సంపూర్ణ ఆరోగ్యం అందిస్తుంది



**కురుపాం. జూన్ 1 (మనసులో మాట)**

హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం ద్వారానే ప్రతీ మనిషి మానసిక, శారీరిక ఆరోగ్యాన్ని సాధించవచ్చని ఎల్విన్ పేట, చినమేరంగి సీఐలు బి.హరి, టి.వి. తిరుపతిరావు అన్నారు. హార్ట్ ఫుల్ నెస్ ధ్యాన శిక్షణ లో భాగంగా రెండవ బ్యాచ్ కు, సోమవారం ఉదయం కురుపాంలో పోలీస్ సిబ్బందితో హార్ట్ ఫుల్ నెస్ ప్రశిక్షకులు ధ్యానం చేయించారు. ఆధునిక జీవన శైలితో ప్రజలు అనేక మానసిక, శారీరిక రుగ్మతలకు గురవుతున్నారని, కేవలం హార్ట్ ఫుల్ నెస్ ధ్యాన సాధన వల్ల వాటిని దూరం చేయొచ్చన్నారు. మొదటి రోజు కార్యక్రమంలో కురుపాం, గరుగుబిల్లి ఎస్.ఐ.లు పి. నారాయణరావు, ఫ్రక్రుద్దీన్ , చినమేరంగి , ఎల్విన్ పేట సర్కిల్ సిబ్బందితో పాటు హార్ట్ ఫుల్ నెస్ శిక్షకులు పాల్గొన్నారు.

# చినదొడ్డిగల్లులో సరుగుడు తోట దగ్ధం ఇరువర్గాలు పోలీసులకు ఫిర్యాదు



**నక్కపల్లి, జూన్ 1 (మనసులో మాట) :**

మండలంలోని చినదొడ్డిగల్లు గ్రామ రెవెన్యూ పరిధిలో సరుగుడు తోట దగ్ధమైన ఘటనలో ఇరువర్గాలు ఒక వర్గంపై మరొక వర్గం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనకు సంబంధించి సోమవారం పోలీసుల అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. చినదొడ్డి గల్లు గ్రామంలో కర్రి అప్పారావుకు చెందిన ఐదు ఎకరాల సరుగుడు తోట రెండు రోజుల క్రితం దగ్ధమైంది. ఈ ఘటనకు బాధ్యులుగా అనుమానం వ్యక్తం చేస్తూ గట్టెం బాబ్జి, గట్టెం మల్లేశ్వరరావు నరిసె నారాయణరావు మరి కొంతమంది వ్యక్తుల ప్రమేయం ఉన్నట్లు కర్రి అప్పారావు ఫిర్యాదు చేశారు. అలాగే అదే సరుగుడు తోటను అనుకుని గట్టెం బాబ్జీకి వారసత్వంగా వచ్చిన ఎకరం 62 సెంట్లు భూమిలో ఉన్న సరుగుడు తోట దగ్ధమైందని దీనికి కర్రి అప్పారావు ఇతని కుమారులు శ్రీనివాసరావు, నానాజీల ప్రమేయం ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తూ గట్టెం బాబ్జి ఫిర్యాదు చేశారు. ఇరు వర్గాల ఫిర్యాదులను పురస్కరించుకొని సంఘటన స్థలానికి వెళ్లి పోలీసులు విచారణ జరిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ చెప్పారు. సమగ్ర విచారణ జరిపి సాక్షాలు ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకుంటామని సీఐ మురళి చెప్పారు.

# పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యం : పీహెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ వందన



**గంట్యాడ, జూన్ 1 ( మనసులో మాట):**

పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారానే రోగాల బారి నుంచి రక్షణ పొందవచ్చని, సోమవారం గంట్యాడ మండలం వసంత గ్రామంలో గంట్యాడ పీహెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ వందన అన్నారు. జాతీయ మలేరియా వ్యతిరేక మాసోత్సవాలలో భాగంగా వసంత గ్రామంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వందన మాట్లాడుతూ, దోమ కాటు కారణంగా మలేరియా వస్తుందని, దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. నీరు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించాలని చెప్పారు. మలేరియా వ్యాధి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన డాక్టర్ వందన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే మలేరియా నిర్మూలన సాధ్యం

- **జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. జీవనరాణి**



**నెల్లిమర్ల, జూన్ 1, (మనసులో మాట)**

పూసపాటిరేగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ జీవనరాణి జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న మలేరియా వ్యతిరేక మాసోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పూసపాటిరేగ మండలంలోని కూడలిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు పూసపాటిరేగ గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి ప్రజలకు మలేరియా నివారణపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఎస్. జీవనరాణి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జూన్ నెలలో రాష్ట్ర వ్యాప్తంగా మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వర్షాకాలం ప్రారంభమయ్యే సమయంలో దోమల సంతతి పెరిగే అవకాశం ఎక్కువగా ఉండటంతో మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి కీటక జనిత వ్యాధుల నివారణపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. దోమల నివారణ చర్యలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, నీటి నిల్వ పాత్రలను మూత పెట్టి ఉంచడం, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, కూలర్లు, పూల కుండీలు వంటి ప్రదేశాలలో నీరు నిల్వ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రమీల దేవి, చంద్ర శేఖర రాజు, వేదమని, ఎ. సురేష్‌బాబు, విజయలక్ష్మి, ఉమాపతి, నానమ్మ, ఆర్ వి రమణ, నైస్ ఫౌండేషన్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజనులపై దౌర్జన్యం ఆపాలి తప్పుడు కేసులపై చర్యలు తీసుకోవాలి

- **గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు ఏ అశోక్ డిమాండ్.**



**కురుపాం జూన్ 1 (మనసులో మాట)**

జియమ్మవలస మండలం, జి.ఎం.వలస పంచాయితీ, బొడ్డవలస గ్రామంలో నివాసం ఉంటున్న సుమారు 10 గిరిజన కుటుంబాలు గత 50 సంవత్సరములుగా రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 11/4లో సుమారు రెండు ఎకరాల భూమిని సాగు చేసుకుని జీవనం చేస్తుంటే గిరిజనేతరులు భయపెట్టడం సరికాదని గిరిజన సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. సోమవారం ఆ గ్రామంలో గిరిజన సంఘ నాయకులు మాట్లాడారు. గత మూడేళ్ల క్రితం జియమ్మవలస గ్రామానికి చెందిన లచ్చిపతుల తాతబాబు అనే టిడిపి నాయకుడు, తనవద్ద ఎటువంటి హక్కులు లేకుండా రెవిన్యూ అధికారులను మేనేజ్ చేసి తప్పుడు కాగితాలు ఆన్లైన్లో సృష్టించి ఈ భూమి మాది అని గిరిజనులపై దౌర్జన్యం చేయడం ప్రయత్నించి తిరిగి గిరిజనులపై తప్పుడు కేసులు పెడుతున్నారని తెలిసి, తాము పరామర్శించడానికి తాము వచ్చినట్లు గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు ఏ అశోక్, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోరంగి సీతారాం తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ 12 సంవత్సరాలు సాగులో ఎవరు ఉంటే వారికి ఎటువంటి భూమి అయినా హక్కులు వస్తాయని అటువంటిది గత 50 సంవత్సరముల నుండి అడవిని బాగు చేసి తుప్పలు డొంకలు కొట్టి, చదును చేసిన భూమిని అడ్డగోలుగా మాది అని లచ్చపతుల తాత బాబు, లచ్చపటుల వెంకట నాయుడు, శ్రీను, రాములు అనే వారు దౌర్జన్యంగా గిరిజనుల భూమి ఆక్రమించడం చట్టరీత్యా నేరమని అన్నారు.

# డాక్టరేట్ పొందిన గిరిజన ఆణిముత్యం లక్ష్మికి తిరుమణి శ్రీ పూజ అభినందనలు

**అరకులోయ, జూన్ 1 (మనసులో మాట):**

అల్లూరి సీతారామరాజుజిల్లా పాడేరు నియోజకవర్గం జి.మాడుగులు మండలానికి చెందిన గడుతురు పంచాయితీ చిన్న వానిపాలెం గ్రామానికి చెందిన ఆదివాసి ఆణిముత్యం ఉన్నతవిద్యావంతురాలు డాక్టరేట్ పొందిన లక్ష్మి పాడేరు కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ కు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసారు ,ఆమె విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ



లో అరకు కాఫీపై చేసిన అధ్యయనంలో భాగంగా డాక్టరేట్ పట్టా పొందారు, దాంట్లో భాగంగానే డాక్టరేట్ పబ్లికేషన్ (బుక్) పుస్తకాన్ని ఆమె చేతుల మీదుగా ఆవిష్కరించారు, అనంతరంఆమెకుఅభినందించారు, గిరిజన ప్రాంతంలో ఉన్నత విద్యావంతురాలుగా చదివి ప్రపంచవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు పొందిన అరకు కాఫీపై పీహెచ్ డీ చేయడం ఎంతో అభినందనీయమన్నారు.

KANCHARLA మనసులో మాట

# డీఎస్సీ నిర్వహణ తీరును నిరసిస్తూ మహాధర్నా

- నిరసన ర్యాలీలో వేలాదిగా పాల్గొన్న వైసీపీ యువ శ్రేణులు, డీఎస్సీ బాధితులు
- గ్రీవెన్స్ లో జేసీకి వినతి పత్రం అందచేసిన యువ నాయకులు






**విజయనగరం, ( మనసులో మాట) జిల్లా ప్రతినిధి, జూన్ 1:**

టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేపట్టిన టీచర్స్ రిక్రూట్మెంట్ డీఎస్సీ 2025 లో చోటు చేసుకున్న అవకతవకలు, అక్రమాలపై విజయనగరం జిల్లా యువజనం గర్జించింది. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేపట్టిన టీచర్స్ రిక్రూట్మెంట్ మెగా డీఎస్సీ కాదు నిరుద్యోగులను మోసం చేసిన దగా డీఎస్సీ అంటూ నిరుద్యోగ, విద్యార్థి యువజనం నినదించింది. డీఎస్సీ 2025 టీచర్స్ నియామకాల్లో చోటుచేసుకున్న అనేక అక్రమ నియామకాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్న దరిమిలా గత కొద్ది రోజులుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డీఎస్సీ బాదితుల తరుపున సిబిఐ విచారణ కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలియచేస్తూ వస్తోంది. ఆ క్రమంలో డీఎస్సీ బాధితులకు బాసటగా నిలిచిన వైఎస్సార్ సీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర వ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చింది. వైసీపీ రాష్ట్ర యువజన విభాగం పిలుపు మేరకు విజయనగరం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం సోమవారం ఇది మెగా డీఎస్సీ కాదు దగా డీఎస్సీ పేరిట మహాధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా స్థానిక కంటోన్మెంట్ పార్క్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ నిరసన ప్రదర్శన చేపట్టింది. ఈ నిరసన కార్యక్రమంలో వైసీపీ యువజన శ్రేణులతో పాటు, అక్రమ నియామకాలు వల్ల ఉద్యోగాలు కోల్పోయిన డీఎస్సీ బాధితులు, వారికి మద్దతుగా నిరుద్యోగులు, విద్యార్థులు వేలాది మంది పాల్గొన్నారు.

# పంచ్ ప్రభాకర్ పై ఎస్పీ కి ఫిర్యాదు.... ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు



**పార్వతీపురం మనసులో మాట,జూన్ 1 :**

పంచ్ ప్రభాకర్ అనే వ్యక్తి ఆర్యవైశ్య జాతి పైన టీడీపీ సీనియర్ లీడర్ టీజీ వెంకటేష్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసన గా పార్వతీపురం జిల్లా ఆర్యవైశ్య సంఘం తరపున పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్. వి. మాధవ రెడ్డి ఫిర్యాదు చేసినట్లు ఆర్యవైశ్య సంఘం పార్వతీపురం జిల్లా అధ్యక్షులు మమ్ముల విశ్వేశ్వరరావు , అసోసియేషన్ లీడర్లు సురేష్ , గంటా శ్రీనివాస్, జల్దు వినయ్ పోలిశెట్టి సీతారాం లు తెలిపారు. ముఖ్యంగా కులాలు , మతాల పేర్లు ప్రస్తావించి తమ సామాజిక వర్గాన్ని కించపరిస్తే ఊరుకోబోమని విశ్వేశ్వరరావు స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని వారు కోరారు. వాళ్లతో పాటు పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు

# లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి



**శృంగవరపుకోట, జూన్ 01: (మనుసులో మాట )**

కూటమి ప్రభుత్వం నిరుపేదలు, వృద్ధుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని శృంగవరపుకోట శాసనసభ్యురాలు శ్రీమతి కోళ్ల లలితకుమారి అన్నారు. ఎస్.కోట టౌన్ పరిధిలోని బర్మా కాలనీ మరియు పుణ్యగిరి లో సోమవారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి స్వయంగా పెన్షన్ డబ్బులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే లలితకుమారి మాట్లాడుతూ.. అవ్వాతాతలు, అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో పెన్షన్లు అందజేయడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ముసలితనంలో ఆసరాగా నిలిచే సంక్షేమ ఫలాలను నేరుగా లబ్ధిదారుల చేతుల్లో పెట్టినప్పుడు వారి ముఖాల్లో చూసే ఆనందమే ప్రభుత్వానికి నిజమైన బలమని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో నియోజకవర్గ సమగ్ర అభివృద్ధితో పాటు, సంక్షేమ పథకాలను పారదర్శకంగా ప్రజల చెంతకు చేరుస్తున్నామని చెప్పారు.

పెన్షన్లు అందుకున్న వృద్ధులు, మహిళలు లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వచ్చి పెన్షన్ అందించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఆప్యాయంగా దీవించారు.

# పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



- కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు ఆదరించాలి: డాక్టర్ సియ్యారి దొన్నుదొర

**హుకుంపేట జూన్ 1 మనసులో మాట**

హుకుంపేట మండలం పాతకోట పంచాయతీ సోడా గ్రామంలో సోమవారం నిర్వహించిన "పేదల సేవలో" కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ సియ్యారి దొన్నుదొర ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ సోమవారం చేశారు.

ఈ సందర్భంగా పెన్షన్ లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు మేలు చేసే ప్రభుత్వానికే మద్దతు ఇవ్వాలని సూచించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పీవీటీజీ గ్రామాల అభివృద్ధికి తగిన చర్యలు చేపట్టలేదని విమర్శించిన ఆయన, ప్రస్తుతం "అడవితల్లి బాట" కార్యక్రమం ద్వారా గ్రామాలకు రహదారుల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గిరిజనుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

పీవీటీజీ కుటుంబాలకు పక్కా గృహాల మంజూరు, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తోందని తెలిపారు. గిరిజనుల ఆర్థికాభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు శతక బొంజుబాబు, జనసేన మండల అధ్యక్షుడు బలిజ కోటేశ్వరరావు పడాల్, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు లకే నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బొడ్డ శ్యామ్, ఐటీడీపీ అసెంబ్లీ అధ్యక్షుడు జన్నీ వెంకటరమణ, మాజీ ఎంపీటీసీ పాడి బాలన్న, క్లస్టర్ ఇన్‌చార్జులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ జీవితం ఆదర్శనీయం : రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**గంట్యాడ, జూన్ 1( మనసులో మాట) :**

ఉపాధ్యాయ జీవితం ఆదర్శనీయమైనదని, సోమవారం గంట్యాడ మండలం రామవరం లో రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. రామవరం ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన గంట్యాడ మండల విద్యా శాఖ అధికారి 1 గా పనిచేసి పదవీ విరమణ చేస్తున్న బంటు విజయ కుమారి అభినందన సభ లో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పాల్గొని, విజయకుమారిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఉద్యోగాలన్నింటిలో ఉపాధ్యాయ వృత్తి బాధ్యతయుతమైనదని అన్నారు విజయకుమారి వ్యక్తిత్వం, దృఢ సంకల్పం సమాజానికి దిక్సూచిని కలగ చేస్తుందని మంత్రి ఆమె సేవలను కొనియాడారు. పదవి విరమణ అనంతరం ఆమె శేష జీవితం ఆరోగ్యంగా, కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి కొండపల్లి పేర్కొన్నారు. కార్యక్రమం లో పలువురు పాల్గొన్నారు.

KANCHARLA మనసులోమాట సంచలన తెలుగు దిన పత్రిక

# హుకుంపేటలో బుధవారం జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం

- జిల్లా, మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి
- కలెక్టర్ నిషాంతి.టి



**పాడేరు రూరల్ జూన్ 1 మనసులో మాట**

ఒక నెల-ఒక నియోజకవర్గం-నాలుగు సందర్శనలు" కార్యక్రమంలో భాగంగా అరకు నియోజకవర్గంలోని హుకుంపేట మండలంలో ఈ నెల 3వ తేదీ (బుధవారం) జిల్లా స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ నిషాంతి.టి తెలిపారు.
ఈ కార్యక్రమానికి జిల్లా, మండల స్థాయి అధికారులందరూ పూర్తి సమాచారంతో తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. వారానికి ఒక మండలం చొప్పున నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఇప్పటికే డుంబ్రిగూడ, అనంతగిరి మండలాల్లో పీజీఆర్ఎస్ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.
జిల్లా రెవెన్యూ అధికారి (ఎఫ్ఏసీ) ఎంవీఎస్ లోకేశ్వరరావు, కెఆర్ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి బి.నీలకంఠరావు మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హుకుంపేట మండలంలో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు వెల్లడించారు.
ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతిపత్రాలను స్వీకరించి వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు మండల స్థాయిలో పీజీఆర్ఎస్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. హుకుంపేట మండల పరిధిలోని ప్రజలు కార్యక్రమానికి హాజరై తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని సూచించారు.
ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు సమర్పించాలని కలెక్టర్ నిషాంతి.టి కోరారు.

# మాదల పంచాయితీ అభివృద్ధికి కృషి చేయాలి



- మాదల పంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపీడీవో వీసం ప్రసాద్ ను కోరిన మాదల పంచాయతీ ప్రజా సంఘ నాయకులు

**అరకులోయ, జూన్ 1 (మనసులో మాట):**

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలం మారుమూల మాదల గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని మాదాల గ్రామపంచాయతీకి చెందిన ప్రజా సంఘ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 15వ ఆర్థిక సంఘం నిధులు పంచాయతీ అభివృద్ధికి కేటాయించాలంటూ సోమవారం అరకులోయ మండల ఎంపీడీవో మరియు మాదల పంచాయతీ ప్రత్యేక అధికారి వీసం ప్రసాద్ కు వినతి పత్రం సమర్పించారు. మాదల పంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపీడీవో వీసం ప్రసాద్ కు పంచాయి పరిధిలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యను పరిస్కారం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరగా అందుకు ఎంపీడీఓ స్పందించి మాదల పంచాయతీ లో వున్న సమస్యలను పరిస్కారంచడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# అనకాపల్లి జిల్లా అండర్ 18 రగ్బీ జట్టు





**అచ్యుతాపురం జూన్ 1 మనసులో మాట.**

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో పాల్గొనేందుకు అనకాపల్లి జిల్లా నుంచి వివిధ స్కూల్స్ మరియు కాలేజీల నుంచి క్రీడాకారులు సోమవారం భోగాపురం గ్రౌండ్లో పాల్గొన్నారు వీరిలో స్టాండ్ బై తో కూడిన 24 మంది ఎంపిక చేయడం జరిగింది అని నేషనల్ కోచ్ వెంకట్ తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇషాన్ చిల్డ్రన్ హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ ధర్మ రెడ్డి వెంకట్ సూర్యనారాయణ పాల్గొన్నారు ఈ క్రీడకి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు విద్య, ఉద్యోగం రిజర్వేషన్లు 3% కోట కలిగి ఉండడం క్రీడాకారుల అదృష్టం అని తెలియజేశారు అధ్యక్షులు, కూండ్రపు వెంకు నాయుడు, అధ్యక్షులు డాక్టర్ ఎస్ ఎన్ వి జగదీష్ జిల్లా జట్టుకు శుభాకాంక్షలు తెలియజేశారు వీరంతా జూన్ 6 , 7 తేదీల్లో పల్నాడు జిల్లా లో జరగబోతున్న రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్తున్నారని అసోసియేషన్ సభ్యులు అనకాపల్లి. జిల్లా వైస్ ప్రెసిడెంట్ రెడ్డి చిరంజీవి జిల్లా జాయింట్ సెక్రెటరీ డాక్టర్ సుధీర్, కోశాధికారి కూండ్రపు రమేష్,ఎంపికైన క్రీడాకారులను అభినందించారు ఈ పోటీలకు అఫీషియల్స్ గా వ్యవహరించిన పి ఈ టి లు , శివాజీ , శంకర్, రెహమాన్, శ్రీను మరియు సీనియర్ క్రీడాకారులు వసంత, బాల, కుసుమ లు ను అసోసియేషన్ సభ్యులు అభినందించారు.

# ఎన్టీఆర్ భరోసాతో పేదల జీవితాల్లో వెలుగులు

**డుంబ్రిగుడ, జూన్ 1, మనసులో మాట:**



ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పేదల జీవితాల్లో తెదేపా వెలుగులు నింపిందని రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు అన్నారు. గుంటగన్నెల పంచాయతీ కూనపుట్టు, జాముగుడ, బొడ్డాపుట్టు గ్రామాల్లో తెదేపా మండల అధ్యక్షుడు ఆనందరావు సమక్షంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని అధికారులతో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికెళ్లి ఆ పార్టీ శ్రేణులతో కలిసి పింఛన్లను పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడారు. అధికారంలోకొచ్చిన మొదటి నెలలోనే పింఛన్ల సొమ్మును రెట్టింపు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతోందన్నారు. అయిదేళ్ల జగన్ ప్రభుత్వం దివ్యాంగులకు ఒక్క రూపాయి పెంచకపోగా, చంద్రబాబు రూ.3వేలు నుంచి రూ. 6వేలకు పెంచి మానవత్వం చాటుకున్నారన్నారు. పేదల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థవంతమైన నాయకత్వంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు అరకు నియోజకవర్గ అధికార ప్రతినిధి చినగెన్ను, అరకు పార్లమెంట్ టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా శెట్టి కోటేశ్వరరావు

**డుంబ్రిగుడ, జూన్ 1, మనసులో మాట: -**



మండల కేంద్రంలోని కిడారి సామాజిక భవనంలో అంబేడ్కర్ యువజన సేవా సంఘం కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా శెట్టి కోటేశ్వరరావు, కార్యదర్శిగా రామక్రిష్ణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు గౌరవ అధ్యక్షులుతోపాటు గ్రామపెద్దలు, సలహాదారులు సుబ్బారావు, చిన్నబాబు, విలియం కేరి తెలిపారు 15మంది కూడిన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అంబేడ్కర్ ఆశయ సాధనతోపాటు గ్రామ పరిరక్షణకు తోడ్పాటునిస్తామని ప్రతిజ్ఞను చేపట్టారు. దీనికి ముందుగా జాతీయ రహదారి విస్తరణలో భాగంగా తొలగించిన ఆయన ఆవిష్కరణకు ఘనంగా జరుపుకునేందుకు ప్రణాళికను రూపొందించారు. కోశాధికారి అర్జున్, సహాయ కోశాధికారి నవసూర్యతోపాటు కమిటీ సభ్యులు, అల్లూరి యువజన సంఘం ప్రతినిధులు, గ్రామపెద్దలు, వన సంరక్షణ సమితి కమిటీ ప్రతినిధులు, పేసా కమిటీ అధ్యక్ష ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.